నరసింహుడి సేవలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న 2

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

జిట్టా ప్రజల మనిషి ఆయన త్యాగాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండి పోతాయి.. 4

సూర్యాపేట | సోమవారం | 16-09-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 203 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## ప్రపంచ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరిని కోల్పోవడం బాధాకరం

మిగతా 3వ పేజీలో..

## మెడికల్ కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీల హోదా ఇవ్వడం దుర్మార్గం

మిగతా 3వ పేజీలో..

# ఆ ముగ్గురు ఐపీఎస్‌లకు షాక్ !

### ముంబై నటి జత్వానీ కేసు..

అమరావతి, సెప్టెంబర్15(( నిజం చెపుతాం

దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తున్న ముంబై సినీ నటి కాదంబరి జత్వానీ వ్యవహారంలో రాష్ట్రానికి చెందిన ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లు నిండా మునిగిపోయారు. తనను అక్రమంగా అరెస్ట్ చేశారని, రిమాండ్ పంపడంతోపాటు తన కుటుంబంతో సహా కస్టడీలో చిత్రహింసలకు గురిచేశారంటూ నటి జత్వానీ ఇచ్చిన ఫిర్యాదులో సదరు ఐపీఎస్‌లు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు.దీంతో డీజీపీ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం, దాని ఆధారంగా సీనియర్ ఐపీఎస్ అధికారి, జగన్ సర్కార్‌లో ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పనిచేసిన పి. సీతారామాంజనేయులు, గత ప్రభుత్వంలో విజయవాడ పోలీసు కమిషనర్‌గా విధులు నిర్వహించిన మరో సీనియర్ ఐపీఎస్ కాంతిరాణా టాటా, అదే సమయంలో విజయవాడ డీసీపీగా పనిచేసిన విశాల్ గున్నిలను సస్పెండ్ చేస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయవాడ వెస్ట్ ఏసీపీ హనుమంతరావు, ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ నాటి ఇన్‌స్పెక్టర్ ఎం. సత్యనారాయణరావులను ఇప్పటికే డీజీపీ సస్పెండ్ చేశారు. తాజా పరిణామంతో జత్వానీ కేసులో క్రమేణా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఏకంగా రాష్ట్రంలో ఒకే వ్యవహారంలో ఒకేసారి ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లపై ప్రభుత్వం వేటు వేయడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం.గత ఎన్నికల సమయంలో పలువురు ఎస్పీలు, డీఐజీలపై ఎన్నికల సంఘం ఎన్నికల నియమావళి కింద చర్యలకు ఉపక్రమించినా.. ప్రభుత్వం ఏకకాలంలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌లను సస్పెండ్ చేయడం తొలిసారని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి.అధికార దుర్వినియోగం, శాఖాపరమైన తప్పిదం, విధుల్లో నిర్లక్ష్యం, స్కాంలు, ఆర్థికపరమైన, ఇతరత్రా కారణాల కింద సస్పెన్షన్ వేటు పడటం జరుగుతుంది. కానీ ఇక్కడ పీఎస్సార్, కాంతిరాణా, విశాల్ గున్ని విషయానికొస్తే ఓ ప్రైవేటు వ్యక్తి, మహిళ ఫిర్యాదు మేరకు నమోదైన క్రిమినల్ కేసులో ఆరోపణలతో సస్పెండ్ కావడం ఐపీఎస్ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది.కాగా ముంబైలో తాను పెట్టిన కేసును వెనక్కు తీసుకునేందుకు తనపై విజయవాడలో అక్రమ కేసులు బనాయించారని, కుక్కల విద్యాసాగర్ అనే వైసీపీ



నాయకునితో ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో అక్రమ కేసు పెట్టించి తనను, తల్లిదండ్రులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపి ముంబై కేసు విత్‌డ్రా చేసుకోవాలని ఒత్తిడి తీసుకువచ్చి చిత్రహింసలకు గురిచేశారన్నది బాధితురాలు నటి జత్వానీ ప్రధాన ఆరోపణ.గత ప్రభుత్వంలోని కొందరు పెద్దల సిఫార్సుతో రంగంలోకి దిగిన నాటి నిఘా బాస్ పీఎస్సార్, అప్పటి విజయవాడ సీపీ కాంతిరాణా టాటా, డీసీపీ విశాల్ గున్ని కనుసన్నల్లో పోలీసులు వ్యవహరించారని, తెర వెనుక పథకం రచించి పీఎస్సార్ కథ నడిపించారన్నది తీవ్ర ఆరోపణ.ఈమేరకు విజయవాడ ప్రస్తుత సీపీ రాజశేఖర బాబు నియమించిన విచారణాధికారి స్రవంతి రాయ్ ఎదుట బాధితురాలు వెల్లడించిన అంశాలకు సంబంధించిన నివేదికను సీపీ ద్వారా డీజీపీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు మూడు రోజుల క్రితం ప్రభుత్వానికి నివేదించారు.ఈ నివేదికలో సదరు ముగ్గురు ఐపీఎస్‌ల ప్రమేయాన్ని స్పష్టంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళారు. ఇదే సమయంలో బాధితురాలు ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం, దానిపై క్రైం నంబర్ 469/2024, ఐపీసీ 192, 211, 218, 220, 354 (డి), 467, 420, 469, 471, రెడ్‌విత్ 120 (బి) సెక్షన్ల కింద కేసు నమోదు కావడం, అప్పటికప్పుడే వెస్ట్ ఏసీపీ హనుమంతరావు, సత్యనారాయణలను సస్పెండ్ చేశారు.

కేసు నమోదు అంశాన్ని సైతం డీజీపీ ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. డీజీపీ నివేదిక ఆధారంగా సదరు ముగ్గురు ఐపీఎస్‌ల సస్పెన్షన్ ఫైల్‌పై సీఎం చంద్రబాబు సంతకం చేశారు. దీంతో సస్పెండ్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ జీవో నెంబర్లు 1590, 1591, 1592 విడుదల చేశారు. కాగా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో కాన్ఫిడెన్షియల్ అని పేర్కొనడం గమనార్హం.

### విశాల్ గున్నీపై ఆంక్షలు..

నటి జత్వానీ కేసులో సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఐపీఎస్ అధికారి విశాల్ గున్నిపై ఆంక్షలు విధించింది. ఆయన్ను సస్పెండ్ చేయడానికి కారణాలను జీవోలో ప్రభుత్వం పేర్కొంది. నటి కాందంబరి జత్వానీపై విజయవాడ ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్‌లో 2024 ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం 6.30 గంటలకు క్రైం నెంబర్ 384, 385, 386, 388, 420, 457, 468, 471, రెడ్‌విత్ 12(బి), ఐపీసీ సెక్షన్ల కింద కేసు నమోదైంది.

ఈ కేసులో దర్యాప్తు పర్యవేక్షించడంలో అప్పుడు డీసీపీగా ఉన్న విశాల్ గున్నీ పూర్తిగా విఫలమయ్యారు. ప్రాథమిక విచారణ జరపకుండానే నటి జత్వానీని అరెస్ట్ చేసేందుకు సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా అప్పటి ఇంటెలిజెన్స్ డీజీ పీ సీతారామాంజనేయులను 2024 జనవరి 31న కలిశారు.ఆయన మౌఖిక ఆదేశాల ప్రకారం ఫిబ్రవరి 2న ముంబై వెళ్ళారు. ఎఫ్ఐఆర్ ఆరోజు ఉదయం ఆరున్నరకు నమోదు చేసి ఏడున్నర గంటలకు ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి అధికారిక రాతపూర్వక ఉత్తర్వులు లేకుండా బయలుదేరి వెళ్ళారు. డీసీపీ హోదాలో అధికారిక విధుల కోసం వెళ్ళిన గున్నీ కనీసం అందుకు సంబంధించి ట్రావెల్ అలెవెన్స్‌ను ప్రభుత్వం నుంచి క్లెయిమ్ చేసుకోకపోవడంపై డీజీపీ నివేదికలో ఆక్షేపించింది.

అదేవిధంగా నటి అరెస్ట్ చేసే విషయంలో కనీసం వారికి ముందుగా తెలియపరచడం, నిబంధనలు పాటించలేదు. ఇదంతా నాటి పీఎస్సార్, విజయవాడ నాటి సీపీ కాంతిరాణా టాటా మౌఖిక ఆదేశాలతో చేసినట్లు నివేదికలో పేర్కొన్నట్లు జీవోలో పొందుపర్చింది. సస్పెండ్ చేస్తూ విశాల్ గున్ని విజయవాడ, హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని, ఉన్నతాధికారుల అనుమతి లేకుండా విడిచి వెళ్లరాదని ప్రభుత్వం జీవోలో ఆదేశించింది.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు అరుదైన గౌరవం




హైదరాబాద్,సెప్టెంబర్15(( నిజం చెపుతాం

ఈనెల 18 నుంచి 21వ తేదీ వరకు.. మెక్సికో దేశంలో న్యూవోలియోన్ లోని మోంటిగ్రో నగరంలో జరగనున్న 19వ ప్రపంచ నోబెల్ శాంతి శిఖరాగ్ర సమావేశానికి హాజరు కావాల్సిందిగా రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లును నిర్వాహకులు ఆహ్వానించారు. ప్రగతి కోసం శాంతి అనే ప్రధాన అజెండాతో ఈ సమావేశాలు జరగనున్నాయి.

ఈ 200 వ వేడుకలో నోబెల్ గ్రహీతలు, ప్రపంచ శాంతి న్యాయవాదుల సామూహిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడమే లక్ష్యంగా ఈ సమావేశాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఆహ్వానంలో తెలిపారు. ఒత్తిడితో కూడిన ప్రపంచ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ, వ్యూహాలను ఈ శిఖరాగ్ర సమావేశంలో రూపొందిస్తామని ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు.

# రెండు రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తా ..కేజ్రీవాల్



హైదరాబాద్,సెప్టెంబర్15(( నిజం చెపుతాం

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రెండ్రోజుల్లో సీఎం పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. తాను నిర్దోషిగా నిరూపించుకునేంత వరకూ సీఎం పదవిలో ఉండనని స్పష్టం చేశారు.ఢిల్లీలోని ఆప్ కార్యాలయంలో ఆదివారం పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి కేజ్రీవాల్ ప్రసంగించారు. ఆప్ కష్టాల్లో ఉన్నప్పుడు సాక్షాత్తు భగవంతుడే తమతో ఉండి ముందుకు నడిపించాడని కేజ్రీవాల్ అన్నారు. దేవుడిచ్చిన ధైర్యంతో శత్రువులతో పోరాడతామనని తెలిపారు.

ఆప్ నాయకులు సత్యేందర్ జైన్, అమానతుల్లా ఖాన్ ఇంకా జైల్లోనే ఉన్నారని, త్వరలోనే వారు బయటకు వస్తారని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీంకోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. దీంతో దాదాపు ఆరు నెలల తర్వాత ఆయన తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు.

# భయంకర బాహుబలి గుండె పోటుతో మృతి

న్యూఢిల్లీ:సెప్టెంబర్15( నిజం చెపుతాం

ప్రపంచంలోని అత్యంత భారీ బాడీ బిల్డర్‌గా గుర్తింపు పొందిన ఇల్లియా 'గోలెమ్' యెఫించిక్ (36) గుండెపోటుతో మరణించారు. ఆయనను 'ది మ్యుటెంట్' అని ముద్దుగా పిలుస్తారు. 6 అడుగుల ఎత్తు, 340 పౌండ్ల బరువు గల ఆయన ప్రపంచంలో అత్యంత భయంకరమైన బాడీ బిల్డర్(బాహుబలుడి)గా పేరు సంపాదించినప్పటికీ ఎన్నడూ ఏ పోటీల్లోనూ పాల్గొనలేదు.ఆయన సతీమణి అన్నా మాట్లాడుతూ.. ఈ నెల 6న ఆయన గుండె చాలా వేగంగా కొట్టుకుందని, అంబులెన్స్ వచ్చే లోపల ఆయన ఛాతీపై ఒత్తి, ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ మరణించారని చెప్పారు. యెఫించిక్ కండలు 25 అంగుళాల చుట్టుకొలత కలిగి ఉండేవి. ఆయన రోజుకు 16,500 క్యాలరీల ఆహారాన్ని తీసుకునేవారు.



# కరీంనగర్‌లో చర్మ వ్యాధి కలకలం..

### విజృంభిస్తున్న సెల్యూలైటిస్..!

హైదరాబాద్,సెప్టెంబర్15( నిజం చెపుతాం

కరీంనగర్ జిల్లాలో మరో వ్యాధి కలకలం రేపుతోంది. ఇప్పటికే మంకీపాక్స్ భయం కొనసాగుతుండగా.. ఇప్పుడు కొత్తగా ఓ చర్మ వ్యాధి భయపెడుతోంది. ప్రస్తుతం మంకీపాక్స్ అనే వైరస్ ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తోంది.దీని కారణంగా మరణాలు కూడా భారీగానే సంభవిస్తున్నాయి. దాంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ అన్ని దేశాలను అప్రమత్తం చేసింది.

# ట్యాంక్‌బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లు

- భాగ్యనగర్ ఉత్సవ సమితి ఆందోళన దిగొచ్చిన సర్కారు
- ఏర్పాట్లు చేయకుంటే.. మండపాల్లోనే గణనాథులను ఉంచుతామని ఉత్సవ సమితి హెచ్చరిక
- భక్తుల మనోభావాలు దెబ్బతీస్తారా అంటూ ఆగ్రహం
- ఆందోళనతో ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం



హైదరాబాద్,సెప్టెంబర్15( నిజం చెపుతాం

ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జనం అనేక ఏండ్లుగా కొనసాగుతున్నదని, కొత్త రూల్స్ తీసుకొచ్చి.. భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారంటూ భాగ్యనగర్ ఉత్సవ సమితి సభ్యులు మండిపడ్డారు. ఆదివారం హుస్సేన్ సాగర్ వద్ద ఆందోళన చేపట్టిన ఉత్సవ సమితి సభ్యులు.. ట్యాంక్‌బండ్‌పై వినాయక నిమజ్జనం లేదంటూ పోలీసులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బారికేడ్లను తొలగించారు.

వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ట్యాంక్‌బండ్‌పై నిమజ్జన ఏర్పాట్లు చేయాలని, లేదంటే సోమవారం అన్ని మండపాల నిర్వాహకులకు సమాచారమిచ్చి.. నగరవ్యాప్తంగా ఆందోళన చేసి.. ఎక్కడికక్కడ మండపాల్లో వినాయకులను అలాగే ఉంచుతామని హెచ్చరించారు. ఉత్సవ సమితి సభ్యుల ఆందోళనకు దిగొచ్చిన ప్రభుత్వం హడావిడిగా ట్యాంక్‌బండ్‌పై ప్రత్యేక ఏర్పాట్లు చేసింది.

### విద్యుత్ అంతరాయం తలెత్తకుండా..

గణేశ్ విగ్రహాల శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేందుకు దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ అన్ని ఏర్పాట్లు చేసింది. విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు 10 సర్కిళ్ల పరిధిలోని ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి, క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయాలని సీఎండీ ముషారఫ్ ఫరూఖీ ఇప్పటికే ఆదేశించారు.

ఇందులోభాగంగానే ఎన్టీఆర్ మార్గ్‌లో విద్యుత్ శాఖ ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను ఇటీవలే సీఎండీ ప్రారంభించారు. నిమజ్జనం సందర్భంగా ప్రత్యేకంగా నిర్ణయించిన మార్గాల్లో శోభాయాత్రను నిర్వహిస్తున్న నేపథ్యంలో సరఫరా నిరంతరం ఉండేందుకు, విద్యుత్ అదనపు లోడ్‌కు సరిపోయేలా 500 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు , 315 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్లు 31, 160 కేవీఏ సామర్థ్యంతో కూడిన 37 ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.

బాలాపూర్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు సాగే గణేశ్ విగ్రహాల శోభాయాత్ర కోసం సుమారు 55 కి.మీ మేర 11 కేవీ ఎల్‌టీ కేబుళ్లు, పోల్స్, కండక్టర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు. కాగా, శోభాయాత్ర మొదలై నిమజ్జనం పూర్తయ్యే వరకు సూపరింటెండెంట్ ఇంజినీర్లు, డివిజినల్ ఇంజినీర్లు క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షణ చేయనున్నారు. హుస్సేన్ సాగర్ తీరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని, మండప నిర్వాహకులు, ప్రజలు విద్యుత్ భద్రత సూచనలు పాటిస్తూ ఎక్కడైనా అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడితే కంట్రోల్ రూమ్ లేదా 100, 1912 నంబర్లకు కాల్ చేసి సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు.

### కీలక ఘట్టానికి సర్వం సిద్ధం..

గణపతి నవరాత్రోత్సవాల్లో కీలక ఘట్టమైన నిమజ్జనానికి అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది.హెచ్ఎండీఏ, ఆర్ అండ్ బీ, జలమండలి, గ్రేటర్ డిస్కం, పర్యాటక, పోలీస్ శాఖలు సమన్వయం చేసుకుంటూ.. ప్రశాంత వాతావరణంలో నిమజ్జన ప్రక్రియను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాయి. హుస్సేన్‌సాగర్, జీడిమెట్ల ఫాక్స్ సాగర్, బహదూర్‌పుర, మిరాలం చెరువు, కాప్రా ఊర చెరువు, సరూర్‌నగర్ ట్యాంక్‌బండ్‌తో సహా పీవోపీ విగ్రహాల కోసం ప్రత్యేకంగా 73 కొలనులను ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో క్రేన్లను అందుబాటులో ఉంచారు.

ఆరు జోన్ల పరిధిలో స్టాటిక్ క్రేన్స్ 21, మొబైల్ క్రేన్స్ 295, 213 గణేశ్ యాక్షన్ బృందాలను నియమించారు. వ్యర్థాలను తరలించేందుకు మినీ టిప్పర్లు 102, 125 జేసీబీలను సిద్ధం చేశారు. శోభాయాత్రకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహణ పనులతో పాటు తాత్కాలిక పనులు చేపట్టారు. నిర్వహణ పనులు 172లకు గానూ రూ.12 కోట్లు, తాత్కాలిక పనులు 36కి గానూ రూ.16కోట్లు ఖర్చు చేస్తున్నారు. 52వేల లైట్లను బిగించారు. భక్తుల సౌకర్యార్థం 309 మొబైల్ టాయిలెట్లను అందుబాటులో ఉంచారు.

## తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఘనంగా సన్మానించిన పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 15(నిజం చెపుతాం)

హైదరాబాద్ గాంధీ భవన్ లో నూతనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులై ప్రమాణ స్వీకారం చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో ఆదివారం రోజు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్తలకు పార్టీలో సరైన గుర్తింపు ఉంటుంది రానున్న స్థానిక సంస్థ ఎన్నికలలో అవకాశాలు కల్పిస్తామని అన్నారు. ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల మరియు మైనార్టీ వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ కడుపులో పెట్టి చూసుకుంటుందని వాళ్ల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 కే వంట గ్యాస్ సిలిండర్, ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సౌకర్యం,10 లక్షల వరకు ఉచితంగా వైద్యం చేసుకోవడం కోసం ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేస్తుందని అన్నారు రానున్న సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి కార్పొరేషన్ మున్సిపల్ లలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగర వెయ్యడం కోసం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని అన్నారు. భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ కోసం పని చేస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు తెలుసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అలాగే కాంగ్రెస్ పార్టీపై బిజెపి పార్టీ బోకాస్ సోషల్ మీడియా ద్వారా చేస్తున్న ప్రచారాలను కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని బిజెపి పార్టీకి సరైన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, వడిచర్ల శరత్ యాదవ్, దాసరి మధు, ప్రభాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మార్క్సిస్టు మేధావి కామ్రేడ్ సీతారాం ఏచురిని కోల్పోవడం బాధాకరం



సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

చౌటుప్పల్,సెప్టెంబర్ 15(నిజం చెపుతాం):

మున్సిపల్ కేంద్రంలో ఆదివారం కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గంగాదేవి సైదులు అధ్యక్షతన కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి సమానత్వాన్ని కోరే మార్క్సిస్టు లెనినిస్ట్ సీతారాం ఏచూరిని కోల్పోవడం అత్యంత బాధాకరం అన్నారు. ఏచూరి ఆశయ సాధనలో ముందుకెళ్లి ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని,సీతారామ్ ఏచురి 50 సంవత్సరాలు ప్రజా ఉద్యమాలలో ఉన్నారని అన్నారు. చనిపోయిన కూడా ఆయనభౌతికకాయాన్ని వైద్య విద్యార్థులకు పరిశోధన కోసం అందజేశారని అన్నారు.ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.నేటి సమాజంలో సామాజిక దురాచారాలు,మూఢ విశ్వాసాలు,కుల మత అందవిశ్వాసాలు ప్రశ్నించాలని అన్నారు.దేశంలో లౌకిక వాదం బలపడేందుకు సాయి శక్తుల పని చేశారని, బలమైన ప్రజా ఉద్యమాలతోనే కామ్రేడ్ సీతారామ్ ఏచురికి నివాళి అని అన్నారు. సీతారామ్ ఏచురి నుండిఅత్యంత క్రమశిక్షణ నేర్చుకోవాలన్నారు. ఈ సంతాపసభ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మొగుదాల రమేష్ గౌడ్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, బూరుగు కృష్ణారెడ్డి, బండారు నరసింహ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి డిల్లి మాధవరెడ్డి,అల్మాస్పేట కృష్ణ,నాయకులు బత్తుల లక్ష్మయ్య,తడక మోహన్,చిరిక సంజీవరెడ్డి,పల్లె మధుకృష్ణ,బొజ్జ బాలయ్య,చిరిక అలివేలు,చెన్న పోయిన వెంకటేశం,కొండే శ్రీశైలం, ఆదిమూలం నందీశ్వర్,జక్కిడి రమణారెడ్డి,కాసం వెంకటేశం,బత్తుల దాసు,బాతరాజు దశరథ, పొట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నరసింహుడీ సేవలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

యాదగిరిగుట్ట,సెప్టెంబర్15(నిజంచెపుతాం)



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని ఆదివారం శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) కుటుంబ సమేతంగా సందర్శించారు. అర్చకులు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రధాన ఆలయంలో స్వయం భువుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించగా,దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి భాస్కరరావు స్వామివారి అభిషేక లడ్డుప్రసాదం అందజేశారు.

## మహాలక్ష్మి పథకంలో 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్



మునుగోడు సెప్టెంబర్ 15 (నిజం న్యూస్): మునుగోడు మండలం కొంపల్లి గ్రామంలో ఆరు గ్యారెంటీ ల మహాలక్ష్మి పథకంలో భాగంగా 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ లబ్దిదారులకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుండి వచ్చిన సబ్సిడీ బాండ్ పేపర్లను రేషన్ షాపు ద్వారా లబ్దిదారులకు గ్రామ ప్రజల తో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి జ్వాల వెంకటేశ్వర్లు, గ్రామం పెద్దలు మక్కిన అప్పారావు, దాము యాదయ్య, వడ్లమూడి అన్నమయ్య, బోయపర్తి లింగయ్య, భాజా మనోజ్, డీలర్ జీడిమెట్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు...

## గణనాథునికి నికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట సెప్టెంబర్15(నిజంచెపుతాం) గణనాథుని ఆశీస్సులతో ప్రజలంతా సుఖంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు.ఆదివారం యాదగిరి పల్లి లో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, యాదగిరిగుట్ట మున్సిపల్ కౌన్సిలర్ సీస కృష్ణ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్,శిఖ శ్రీనివాస్ గౌడ్,కోలా వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బందారం బిక్షపతి మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రుద్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం.....



చింతపల్లి. సెప్టెంబర్ 15 నిజం చెపుతాం..

చింతపల్లి మండల పరిధిలోని గణేష్ నవరాత్రి ఉత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని సాయి గణేష్ రుద్ర యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను మన హిందువులు దేశవ్యాప్తంగా జరుపుకోవడం ఆ దైవ కృప మనకు కలిగేందుకు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తొమ్మిది రోజులుగా ఈ కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించుకోవడం మన అదృష్టం అన్నారు. ప్రతి ఒక్కరు దైవచింతన కలిగి మానసిక ప్రశాంతత పొందుతున్నారన్నారు. స్వామివారి ఆశీస్సులు కలిగి విఘ్నాలు తొలగి సుఖ సంతోషాలతో ఉండేందుకు ఆ భగవంతుని కృప మనపై ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, మద్దెల కృష్ణ గౌడ్, అంగిరేకుల శ్రీకాంత్, పాలకూర కృష్ణ, ఎండి మదా ర్,కొండూరు రాజేష్,సాయి ఆర్ వేణు యూత్ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీలకు డీమ్డ్ యూనివర్సిటీల హెూదా ఇవ్వడం దుర్మార్గం



యుజీసీ తీరు కార్పోరేట్ విద్య వ్యవస్థను ప్రోత్సహించే విధంగా ఉంది...... లింగంగౌడ్

మిర్యాలగూడ సెప్టెంబర్ 15 (నిజం న్యూస్)

ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు డీమ్డ్ యూనవర్సిటీ హెూదా కల్పిస్తూ యూజీసీ నిర్ణయం తీసుకోవడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ యూజీసీ నిర్ణయాన్ని తప్పు పట్టారు. యూజీసీ తీరు కార్పోరేట్ విద్య వ్యవస్థను, ధనిక వర్గాలను ప్రోత్సహించే విధంగా ఉందన్నారు. డీమ్డ్ యూనివర్సిటీల వల్ల కన్వీనర్ సీట్లు తగ్గి మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందనీ అన్నారు. మెడికల్ కాలేజీలకు ఇష్టం వచ్చినట్లు ఫీజులు వసూలు చేసుకునే అవకాశం యూజీసీ ఇవ్వడం దుర్మార్గం. యూజీసీ తీరుతో బడుగు బలహీన వర్గాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందనీ, మెరిట్ ర్యాంక్ సాధించిన పేద విద్యార్థులకు ఉచితంగా మెడిసిన్ చదివే అవకాశం దక్కకుండా పోతుందని అన్నారు. యూజీసీ డీమ్డ్ యూనివర్సిటీల హెూదా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ లింగంగౌడ్ చేశారు

## మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారానికి హాజరైన సుబ్బురి శ్రీనివాస్



యాదగిరిగుట్ట,సెప్టెంబర్15(నిజంచెపుతాం) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకారోత్సవము ఆదివారం గాంధీభవన్ లో నిర్వహించగా, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ సుబ్బూరు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గంలో ఉన్న కాంగ్రెస్ సేవాదళ్ మండల కమిటీ అధ్యక్షులతో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట అధ్యక్షులు ఉప్పునూతల రాజశేఖర్, మోటకొండూర్ అధ్యక్షులు జల్తారు రాజు,రాజపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు రంగా ఆంజనేయులు పాల్గొన్నారు.అనంతరం ఆలేరు మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ అయినాల చైతన్య రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## విశ్వ సేవక్ యూత్ ఆధ్వర్యంలో గణనాథుని మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించిన మహిళా భక్తులు



చౌటుప్పల్,సెప్టెంబర్ 15(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 12 వ వార్డు కంచర కుంట్ల కాలని విశ్వ సేవక్ యూత్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ప్రతిష్టించిన గణనాథుని మండపం వద్ద ఆదివారం కుంకుమార్చన పూజ కార్యక్రమాన్ని స్థానిక మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమ అర్చన దైవ కార్యక్రమాన్ని నిర్వహించి,స్వామివారి దయతో ప్రజలందరూ అష్టఐశ్వర్యాలతో, ఆయుఆరోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పాక పద్మ,పిల్లి భవాని,చింతపల్లి సరిత,కనకమోని స్వాతి,కంచరకుంట్ల లావణ్య,గుంజి కవిత,బొమ్మగోని వసంత,రాపోలు వెంకటరమణ,చెరుకు సుజాత,భయ్య దేవకి,వీరవల్లి విజయలక్ష్మి,పగిల్ల దుర్గాభవని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల అధ్యక్షులుగా కూచిమల్ల నాగేష్

వలిగొండ సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)



మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటుచేసిన మాలల ఐక్య సమావేశంలో వలిగొండ మండల వివిధ గ్రామాలకు చెందిన మాల మహానాడు నాయకులు, పెద్దలు, యువకుల ఆధ్వర్యంలో మండల మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల మాల మహానాడు నూతన అధ్యక్షులుగా వెల్వర్తి గ్రామానికి చెందిన కూచిమల్ల నాగేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పుర్మ అంజయ్య, బుంగ శేఖర్, ప్రధాన కార్యదర్శిగా కాశమల్ల శేఖర్, కోశాధికారిగా చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శులుగా కట్ట సురేష్, వలవల బిక్షపతి, సాంస్కృతిక కార్యదర్శిగా కూచిమల్ల కుమార్, క్రీడల కార్యదర్శిగా వీసం కృష్ణ, కట్ట యాదగిరి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కూచిమల్ల నాగేష్ మాట్లాడుతూ మాలల ఐక్యత కోసం మాలల అభివృద్ధి కోసం అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉండి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాపోలు పవన్ కుమార్, నీలం నరేందర్, కూచిమల్ల సుధాకర్, సలబద్రి మహేందర్, సంగిశెట్టి రమేష్, సంగిశెట్టి విజయ్ కుమార్, వలమల రత్నయ్య, సంగిశెట్టి సుందరయ్య, జక్క స్వామి, కూచిమల్ల రాము, జక్క శ్రావణ్, మాడుగుల నరసింహ, నీలం నరేష్, కట్ట దానయ్య, చలిచీమల నరసింహ, చలిచీమల లక్ష్మయ్య, కుల పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 15(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక గంజ్ నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎండీ.సెట్విన్ వేణుగోపాల్ వారి చేతుల మీదుగా గణపతి ఆలయం ముందుకు పెద్ద ఎత్తున విచ్చేసిన స్వామి వారి భక్తులు అందరికీ అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్,అగ్రి అవినాష్ కొత్త రాజశేఖర్ రెడ్డి,శివేందర్ రెడ్డి,అఖిల్ రెడ్డి,మల్లేష్, శేఖర్,నరహరి,అరుణ్, ముచ్చల సాయికిరణ్, హరీష్,చల్లేటి వినయ్ తదితరులు యూత్ సభ్యులు,భజరంగ్ వ్యాయామశాల సభ్యులు గోరింకల శివశంకర్, సత్యనారాయణ, పరమేష్,రాము, వెంకటేష్, లక్ష్మీనారాయణ, రమేష్ చారి, దత్తు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు యాత్రకు స్వాగతం పలికిన తెలంగాణ ఉద్యమ కారులు



మిర్యాలగూడ సెప్టెంబర్ 15(నిజం న్యూస్ )

తెలంగాణ ఉద్యమ కారులకు తగిన గుర్తింపునివ్వాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో హైద్రాబాద్ నుండి బయలు దేరిన బస్సు యాత్ర కు నల్లగొండ లో మిర్యాలగూడ బీసీ జేఏసి స్వాగతం పలికింది.ఈ సందర్భంగా బీసీ జెఏసి కన్వీనర్ మారం శ్రీనివాస్ రాపోలు పరమేశ్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరకు ఉద్యమించిన ఉద్యమ కారులను ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వకుండా విస్మరించిందని అన్నారు.తెలంగాణ ఉద్యమ కారుల కు సంక్షేమ బోర్డు ఏర్పాటు,ఉద్యమ కారుల కు పెన్షన్ తదితర డిమాండ్ల తో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో రాష్ట్రం లో జిల్లాలలో దక్షిణ తెలంగాణా ఉద్యమ కారుల బస్సు యాత్ర ను తల పెట్టింది అన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు చీ మ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి లు బస్సు యాత్రకు నేతృత్వం వహిస్తున్నారు అన్నారు. ఉద్యమ కారులు ఉద్యమం లో డబ్బులు ఖర్చు పెట్టుకుని కేసుల పాలయి తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నారని అన్నారు.పది సంవత్సరాలు అధికారం లో బి ఆర్ ఎస్ కూడా ఉద్యమ కారులను పట్టించు కోలేదని అన్నారు.తెలంగాణ ఉద్యమ కారుల ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.సమస్యలు పరిష్కారం అయ్యే వరకు శాంతి యుతంగా ఉద్యమిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మీడియా అధికార ప్రతినిధి తాడూరు గగన్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి జానకి రెడ్డి , టి యు ఎఫ్ టి వి చైర్మన్ వెంగళ భాస్కర్ ,ఉద్యమకారులు కొండ స్వామి, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ దయానంద్, మేడ్చల్ జిల్లా మీడియా ప్రతినిధి దాసారం శ్రీనివాస్ మరియు కార్యాలయం యొక్క ఇంచార్జ్ అవినాష్ ఊటుకూరి గిరి, గంజి వెంకటేశం, శ్రీనివాస్, (ఐ ఎన్ టి సి.327) నాయకులు ఎం రమేష్ రెడ్డి, విశ్వం, ముక్కుమూడి శ్రీనివాస్, రాంబాబు, వంశీ, చింత పరమేష్, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.

## నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 15(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక గంజ్ నవభారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎండీ.సెట్విన్ వేణుగోపాల్ వారి చేతుల మీదుగా గణపతి ఆలయం ముందుకు పెద్ద ఎత్తున విచ్చేసిన స్వామి వారి భక్తులు అందరికీ అన్న ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు సరగడ కరుణ్,ఆగ్రి అవినాష్ కొత్త రాజశేఖర్ రెడ్డి,శివేందర్ రెడ్డి,అఖిల్ రెడ్డి,మల్లేష్, శేఖర్,నరహరి,అరుణ్, ముచ్చల సాయికిరణ్, హరీష్,చుల్లేటి వినయ్ తదితరులు యూత్ సభ్యులు,భజరంగ్ వ్యాయామశాల సభ్యులు గోరింకల శివశంకర్, సత్యనారాయణ, పరమేష్,రాము, వెంకటేష్, లక్ష్మీనారాయణ,రమేష్ చారి, దత్తు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగు అంజయ్య



వలిగొండ సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)

మండలానికి చెందిన జోగు అంజయ్య ను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ నియామక పత్రం అందజేశారు.

## నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 5 వేల రూపాయలు గణపతి చందా అందజేసిన..సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరి శంకర్ గౌడ్



మోటకొండూరు: 15(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల పరిధిలోని వర్టూరు గ్రామంలో అంబేద్కర్ యూత్ అసోసియేషన్ ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ప్రతిష్టాపించిన గణనాథునికి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సూదగాని ఫౌండేషన్ చైర్మన్ సూదగాని హరి శంకర్ గౌడ్ 5వేల రూపాయలు గణపతి చందాను అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పల్లె నరేష్,కాదూరి శ్రీనివాస్, బింగి పరశురాములు, పల్లె పెద్ద మైసయ్య, ఆడేపు మనోజ్ కుమార్, పల్లె ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కురుమల చరిత్ర, కుల దైవం చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం



ముఖ్యఅతిథిగా హాజరైన టీఎస్సివి అధ్యక్షులు,హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ

చౌటుప్పల్,సెప్టెంబర్ 15(నిజం చెపుతాం):

హైదరాబాదులోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ కురుమ సంఘం అధ్యక్షుడు ముత్త సంపత్ కురుమ అధ్యక్షతన జరిగిన కురుమ కుల చరిత్ర, కురుమ కుల దైవమైన బీరప్ప స్వామి చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి కురుమల రాష్ట్ర నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమా హాజరు అయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు,లాయర్స్ ఫోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుమల చరిత్ర,బీరప్ప స్వామి చరిత్రకు విశేషమైనటువంటి ప్రాధాన్యత ఉన్నదని,ఈ పుస్తకాన్ని డాక్టర్ శేషు రచించడం ఒక కురుమ సామాజిక వర్గంలో రచయితగా ముందుకు రావడం చాలా సంతోషకరమన్నారు.ఈ యొక్క చరిత్రను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కురుమలంతా చదువుకొని చైతన్యవంతులు కావాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడు కంకల శ్యాం,మాదారం కృష్ణ,రవి,బెల్లం మాధవి,శ్రీనివాస్,కురువ శ్రీశైలం,ఒగ్గు రవికురుమ,టి.వీ అశోక్,నరసింహ అనేకమంది కురుమ కుల బాంధవులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయ వినాయకుడి నిమార్జనం



యాదగిరిగుట్ట సెప్టెంబర్15 (నిజంచెపుతాం)

ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో నెలకొల్పిన వినాయకుడికి ఘనంగా తొమ్మిది రోజులు పూజలు నిర్వహించారు. ఆదివారం రోజు సాయంత్రం తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడికి మండలంలోని సైదాపురం గ్రామ చెరువులో ఘనంగా నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలోవ్యక్తిగతసహాయకులుఉపేందర్,రమేష్,బలరాం,సంతోష్,శ్రీకాంత్,పిఆర్ ఓఆదిమూలంసురేష్,పట్టణనాయకుడుపన్నీరుభరత్,హరిప్రసాద్,ఉత్తేజ్,నరేష్,విజయ్, భరత్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పర్తిలో బిజెపి నూతన సభ్యత్వం ప్రారంభించారు



మునుగోడు సెప్టెంబర్15 (నిజం న్యూస్):

మునుగోడు మండల లోని ఇప్పర్తి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024 మునుగోడు మండల స్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి చేతుల మీదుగా నూతన సభ్యత్వం లాంచనంగా ప్రారంభించడం జరిగింది

బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, రాష్ట్ర భూ నిర్వాహకుల కన్వీనర్ భవనం మధుసూదన్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, జిల్లా నాయకులు పగిళ్ళ బిక్షం,దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గోలయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చోల్లేటి బ్రహ్మ చారి,ఏర్పుల క్రాంతి కుమార్,కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కొండ మల్లేష్, మేక మాధవ రెడ్డి, ఓబిసి మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నేలకంటి రమేష్, దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఒడ్డెపెల్లి శంకర్, దాం విష్ణు, బూతు కమిటీ అధ్యక్షులు గాదె హుస్సేన్, కిరణ్, అనిలా చారి తదితరులు పాల్గొన్నారు...

## గణేష్ యూత్ మండపం దగ్గర అన్న ప్రసాదం



మునుగోడు సెప్టెంబర్ 15 (నిజం న్యూస్) మునుగోడు మండలం చొల్లెడు గ్రామంలో ఈదమ్మ గుడి వద్ద గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద నిత్య పూజ, కుంకుమార్చన చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు భారీ ఎత్తున అన్న ప్రసాదం స్వీకరించాలని యూత్ కమిటీ సభ్యులు వేడుకుంటున్నారు...

## ఆర్.బి నగర్ వినాయకుని మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం



అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 15(నిజం చెపుతాం)

వినాయక పండుగ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భువనగిరి మున్సిపాలిటీలోని 35వ వార్డు ఆర్.బీ నగర్ లోని స్థానిక ఉప్పలమ్మ గుడి వద్ద భారీ గణేష్ ప్రతిష్టించారు.

ప్రతి రోజు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు అందుకుంటున్న శ్రీ గణేష్ మండపం వద్ద భువనగిరి శాసనసభ్యులు అనిల్ కుమార్ రెడ్డి, వార్డు కౌన్సిలర్ తంగళ్ళపల్లి శ్రీవాణి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి మొక్కులు చెల్లించారు. ఆలయ పూజారి ఆశీర్వచనాలు అందజేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.అనంతరం ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ...రవీంద్ర భారతి రవీంద్ర భారత్ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి ఏటా భక్తులకు అనుగుణంగా గణేష్ విగ్రహాన్ని నెలకొల్పి ఆధ్యాత్మిక సేవలు, సామాజిక సేవలు అందిస్తున్న సభ్యులను అభినందించారు.గత ఆరు దశబ్దల నుండి గణేష్ ఉత్సవాలను జరుపుకుంటున్న వార్డు ప్రజలతో పాటు అందరికీ స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జనం వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎడమ పవన్,వల్లంశెట్టి సతీష్, సతీష్ రమేష్, శ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా ప్రజల మనిషి ఆయన త్యాగాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండి పోతాయి..

యువతతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన ఉద్యమ నేత జిట్టా సంతాప సభలో నివాళులు అర్పించిన గవర్నర్ దత్తాత్రేయ, ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు



భువనగిరి జిల్లా బ్యూరో సెప్టెంబరు 15(నిజం చెపుతాం)

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచానికి చాటిన యువజన నేత తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఊపిరిలూదిన జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి సామాజిక ఉద్యమాలకు తీరని లోటు అని హర్యానా గవర్నర్ దత్తాత్రేయ అన్నారు. జిల్లా కేంద్రంలో స్థానిక సాయి కన్వెన్షన్ హాల్లో జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ దత్తాత్రేయ ఎమ్మెల్యేలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మాజీ మంత్రి టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు మాజీ ఎమ్మెల్యేలు చైర్మన్లు ప్రజాప్రతినిధులు జిట్టా బాలకృష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ... జిట్ట బాలకృష్ణ రెడ్డి అకాల మృతి బడుగు బలహీన వర్గాల పేదల సామాజిక ఉద్యమాలకు తీరనిలోటని అన్నారు.

నాతో బాలకృష్ణ రెడ్డి ఎంతో అత్యంత సన్నిహితుడుగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం తెలంగాణ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడేవారని భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు పునర్జీవం పోశారని దేశవ్యాప్తంగా తెలంగాణను గుర్తుండే విధంగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి తెలంగాణ అస్తిత్వం కోసం తన ఆస్తులను పోగొట్టుకున్నారని ప్రజల కోసం పనిచేసిన ప్రజల మనిషిఅని గుర్తు చేశారు. బాలకృష్ణారెడ్డి భౌతికంగా మన మధ్య లేకున్నా ఆయన చేసిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తన చివరి శ్వాస వరకు తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు పరితపించే వారిని అన్నారు. ప్రత్యేకంగా అలాయి బలాయి సామాజిక కార్యక్రమాలతో ఉద్యమకారులను కళాకారులను గాయకులను కవులను మేధావులను సంస్కృతి సంప్రదాయాల ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలను నిర్వహించి తెలంగాణ ప్రజల అస్తిత్వం కాపాడిన మహా వ్యక్తి జిట్టా కృష్ణారెడ్డి అని అన్నారు. యువజన సంఘాలు ఏర్పాటుచేసి యువతను జాగ్రుత్త పరిచి ఎంతోమంది యువతను ఉత్తములుగా తీర్చిదిద్దిన నాయకుడని

అన్నారు. ఈ ప్రాంతంలో విద్యా ఉద్యోగ ఉపాధి కాలుష్య నివారణ పై ప్రజా పోరాటాలు నిర్వహించి ఈ ప్రాంత అభివృద్ధికి చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి పలకరించారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణారెడ్డి మలిదశ తెలంగాణ ఉద్యమానికి భువనగిరి నుండి తెలంగాణ రాష్ట్ర సాధనకు తెలంగాణ ఉద్యమాన్ని రాష్ట్ర అంతట పరుగులు పెట్టించాడని రాజకీయ నాయకులకు రాజకీయ పార్టీలలో నేతలో ఆలోచింప చేసే విధంగా ఉద్యమాన్ని చేశారని ఆయన మృతి తీరని లోటు అని అన్నారు. వారి ఆశయ సాధనకు నేటితరం యువకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి,ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి,మాజీ మంత్రి మహమ్మద్ అలీ,మాజీ ఎమ్మెల్యే కర్నే ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్యగౌడ్,శ్రీనివాస్ గౌడ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి,ఎమ్మెల్యే గ్యాదర్ కిషోర్,మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత,రాజేష్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి,పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగళ్ళపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగిర్,కళాకారులు ఉద్యమకారులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## గణేష్ నవరాత్రులు ఆధ్యాత్మికతకు ప్రతీకలు



కోదాడ నయా నగర్ సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదానం.

కోదాడ, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)

గణేష్ నవరాత్రులు ఆధ్యాత్మికతకు ప్రతికలని కోదాడ అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల వైస్ చైర్మన్ కొండూరు జయపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని నయా నగర్ లో సాయి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానానికి దాతగా సహకరించి అన్నదానాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని అభినందించారు యువత చేస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. నయా నగర్ లో తమ నాలుగు వీధుల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని మంచి కోసం జరిగే కార్యక్రమాలు పుణ్య కార్యాలన్నారు కాగా సుమారు 3000 మందికి పైగా అన్నదానంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కొల్లు రామ తులసి అల్పాహారం దాత మల్లేశ్వరి కమిటీ సభ్యులు కక్కినేని రాముడు, కక్కిరేణి నరేష్ పి శ్రీ చరణ్ పి గురుస్వామి పెద్ద లచ్చయ్య షేక్ సలీం షేక్ మీరా మమత స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు దాతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కోదాడ ఉత్తమ్ పద్మావతి నగర్ లో మహా అన్నదానం



కోదాడ, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)

కోదాడ పట్టణ పరిధిలో గల ఉత్తమ్ పద్మావతి నగర్ గణేష్ నవరాత్రుల ఉత్సవాల భాగంగా ఏర్పాటు చేసినటువంటి మహా అన్నదాన కార్యక్రమాన్ని మాజీ సర్పంచ్ పార సీతయ్య ప్రారంభించి మాట్లాడారు. లోక కళ్యాణం కోసం జరిగే కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలన్నారు గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలన్నారు అన్నదానం మహా పుణ్య కార్యమని దీనిని మహా ప్రసాదంగా స్వీకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తమ్ పద్మావతి కాలనీ కన్వీనర్ ఎడవల్లి బాల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు కొంపెల్లి మంగయ్య, ప్రధాన కార్యదర్శి దున్న వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు మేడవరపు అశోక్, వేమూరి నాగేశ్వరరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొంపెల్లి శీను, మారేపల్లి పాపారావు, కమిటీ సభ్యులు కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్కే అపార్ట్మెంట్ వారి వైభవంగా గణేష్ శోభాయాత్ర



గణనాథుడికి 51 రకాల ప్రసాదాల నివేదన

లడ్డు పాట వేలం 72,000

నేరేడుచర్ల 15 నిజం చెపుతాంన్యూస్:

నేరేడుచర్ల లోని ఎస్ ఆర్ కె అపార్ట్ మెంట్ లో గత తొమ్మిది రోజులుగా పూజలు అందుకుంటున్న గణనాథుడి శోభాయాత్రను ఆదివారం సాయంత్రం అత్యంత వైభవంగా నిర్వహించారు, నవరాత్రుల చివరి రోజు అపార్ట్ మెంట్ గృహిణులందరూ గణనాథుడికి 51 రకాల ప్రసాదాలను స్వయంగా తయారుచేసి భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలతో నివేదించారు, శోభాయాత్ర సందర్భంగా నిర్వహించిన వేలం పాటలలో రాసంశెట్టి రాంబాబు 72 వేలకు లడ్డూను, మొదటి కొబ్బరికాయ భువనగిరి అంజయ్య 4100 , కలశం మొక్కపాటి వెంకటేశ్వరరావు 9300, దేవుని వస్త్రాలు చిత్తనూరి రామకృష్ణ,2000, హుండి సుంకర క్రాంతి కుమార్ 5300దక్కించుకొన్నారు, అనంతరం పూలమాలలతో విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించిన ట్రాక్టర్ పై గణనాథుడిని ఏర్పాటు చేసి బ్యాండ్ మేళం తో బాణసంచాతో నృత్యాలతో ఊరేగింపు చేసి కృష్ణా నదిలో నిమజ్జనం చేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు భువనగిరి అంజయ్య, రాచకొండ శ్రీనివాసరావు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్, ఉత్సవ కమిటీ సభ్యులుఅరిబండి కిరణ్ కుమార్, కందిబండ హరిప్రసాద్, రాసంశెట్టి రాంబాబు, అల్లు నాగభూషణం, శ్రీరామ్ సత్యనారాయణ, రావులపల్లి రోశయ్య, కన్నెగుండ్ల మట్టయ్య, కురవెల్లరవి, ఆండికార్ రామోజీ, కట్టమూరి మధు, చిత్తలూరి రామకృష్ణ వేము నరేందర్, జిగిని శీను, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపం వద్ద అన్నదానం



తుంగతుర్తి ప్రతినిధి సెప్టెంబర్ 16 నిజం చెపుతాం

తుంగతుర్తి మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద వినాయక మండపం వద్ద నెమరు గుమ్ముల నిర్మల సురేందర్రావు ఆర్థిక సహకారంతో ప్రత్యేక పూజలు చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగు కవితా సునీల్ దంపతులు ఈగ కవిత నాగన్న తల్లాడ కేదారి గుండ గాని రాము గట్టు దేవేందర్ రాణమ్మ లలిత ఓరుగంటి దీప్తి శ్రీదేవి సూర్య కళ పద్మ భక్తులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కోదాడ, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం)

కోదాడ హుజూర్నగర్ నియోజకవర్గాల్లో వరద తాకిడికి గురైె చెరువు కట్టలకు కాలువలకు జరుగుతున్న మరమ్మత్తు పనులను పరిశీలించేందుకు రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదివారం కోదాడకు చేరుకున్నారు .కాగా హెలిపాడ్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచి ఎర్నేని బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, నాయకులు రావెళ్ల కృష్ణారావు ,వేమూరి విద్యాసాగర్ ,తదితరులు ఘన స్వాగతం పలికారు. కోదాడ నియోజకవర్గానికి కోట్లాది రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్న ఉత్తమ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత



పార్వతీపురం, సెప్టెంబర్ 15(నిజం చెపుతాం ప్రతినిధి) : విజిలెన్స్ ఎస్పీ బర్ల ప్రసాద్ ఆదేశాల మేరకు గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర గ్రామంలో ఇర్ఫాన్ కోళ్లఫారంలో ఆదివారం తనిఖీ నిర్వహించి, అక్రమంగా నిల్వ ఉంచిన 6500 కేజీల పిడిఎస్ బియ్యాన్ని రెవిన్యూ , విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా పట్టుకున్నారు. కోళ్లఫారం సీజ్ చేసి, కోళ్లఫారం యజమాని ఇర్ఫాన్, బిడ్డిక సూరన్న పై సెక్షన్ (6ఎ)ఈ సి యాక్ట్, క్రిమినల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు - సబ్ ఇన్స్పెక్టర్ రామారావు, పౌర సరఫరాల ఉప తహశీల్దార్ రామారావు పేర్కొన్నారు. ఈ దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్ లు లక్ష్మీనారాయణ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఫ్యాన్ల వితరణ



ఏలూరు సెప్టెంబర్ 15 ( నిజం పత్రిక ప్రతినిధి ): ఏలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేస్తున్న కంప్యూటర్ ల్యాబ్ కు కళాశాల సీపీడీసీ సభ్యులు ఎల్ వెంకటేశ్వరరావు వారి జన్మదిన సందర్భంగా 5 సీలింగ్ ఫ్యాన్ లను అందజేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు ఈ సందర్భంగా దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది , హేలాపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులు పివి రమణ మరియు క్లబ్ మాజీ అధ్యక్షులు కేబి రావు పాల్గొన్నారు.

## 19న ఉచిత ఇసుక పోర్టల్ ప్రారంభం



పార్వతీపురం, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం ప్రతినిధి) : ఉచిత ఇసుక సరఫరా కొరకు పోర్టల్ ను 19వ తేదీన ప్రారంభించుటకు సన్నాహాలు చేస్తున్నట్లు గనులు భూగర్భ శాఖ కమిషనర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోర్టల్ ప్రారంభించుటకు సన్నాహాలు చేస్తున్నందున అందుకు అవసరమగు విధివిధానాలన్నిటిని ముందుగా పూర్తి చేసుకుని సిద్ధంగా ఉండాలని అన్నారు. ఇసుకను ఉచితంగా సరఫరా చేయడం జరుగుతుందని, కేవలం నిర్వహణ, తవ్వకం, రవాణా ఖర్చులను మాత్రమే వసూలు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. రవాణాకు వాహనాలు ముందుగానే నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు ఈ మేరకు వాహనదారులు నిబంధనల మేరకు వాహనాలను నమోదు చేసుకోవాలని సూచించారు. వాహనాలు ఫిట్ నెస్ కలిగి ఉండాలని, జి.పీ.ఎస్ పరికరం, టార్పాలిన్ ఉండాలని, ఏ ప్రదేశం నుండి రవాణాకు సిద్ధంగా ఉన్నది తెలియజేయాలని ఆయన పేర్కొన్నారు. రవాణాకు దూరం, వాహనం రకం కారణంగా రుసుం లెక్కించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్, జిల్లా గనులు భూగర్భ శాఖ అధికారి కే శ్రీనివాసరావు, జిల్లా రవాణా శాఖ అధికారి ఎం శశికుమార్ పాల్గొన్నారు.

## మొండిగడ్డలో వినాయకుని లడ్డూని 30000 రు/ సొంతం చేసుకున్న గబులంగి కుటుంబం



నిజం న్యూస్ గూడెం కొత్త వీధి (సెప్టెంబర్15 )అల్లూరి జిల్లా మండలంలోని మొండిగడ్డ గ్రామంలో స్థానిక సర్పంచ్ ఆడప ప్రియాంక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయకుని లడ్డు పాటని 30 వేల రూపాయలకు సొంతం చేసుకున్న గబులంగి కుటుంబం విద్యా శ్రీ,సౌమ్య శ్రీ, భవ్య శ్రీ ముగ్గురికి దక్కిన వినాయకుని లడ్డు. ఈ పాట ద్వారా వచ్చిన నగదును గ్రమా ఆవసరలకు,అభివృద్ధికి, గ్రామస్తులకు కష్టాలు వస్తే తీర్చేందుకు ఉపయోగించడం జరుగుతుందని గ్రామ ఉత్సవ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో గబులంగి వారి కుటుంబ సభ్యులు,గ్రామస్తులు స్థానిక సూపర్ సర్పంచ్ గబులంగి హరిబాబు,ప్రజలు, అభిమానులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




నిజం న్యూస్ అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి సెప్టెంబర్ 15

గిరి గ్రామాలు లో పరిసరాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గూడెం కొత్త వీధి మండలం పెదవలస సిఆర్పిఎఫ్ కమాండెంట్ మనోజ్ కుమార్ యాదవ్ అన్నారు స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమంలో భాగంగా పెదవలస గ్రామపంచాయతీ సర్పంచ్ కృష్ణవంశీ లక్కవరపేట గ్రామపంచాయతీ సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్ ఎంపీటీసీ మూర్తి గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సిఆర్పిఎఫ్ 234 బెటాలియన్ పెద్దవలస కంపెనీ కమాండర్ గిరిజ శంకర్ సమక్షంలో రెండు గ్రామపంచాయతీలోనూ పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్నినిర్వహించారు. స్వచ్ఛ తాహి సేవ కార్యక్రమంలో భాగంగా పలు ప్రాంతాలలో నెలకొన్న చెత్తను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. గ్రామమంతా స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా పరిశుభ్రం చేయడం జరిగిందని అలాగే గ్రామస్తులు కూడా ఎప్పటికప్పుడు తాము నివసిస్తున్న ప్రాంతాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన ఇటువంటి అనారోగ్యాలు కలగకుండా స్వచ్ఛమైన ఆరోగ్య విధానాలు అవలంబించాలని సిఆర్పిఎఫ్ కమాండెంట్ మనోజ్ కుమార్ యాదవ్ అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ఎటువంటి రోగాలు కలగవని ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు.

## త్రాగునీటి పథకాన్ని ప్రారంభించి ఎమ్మెల్యే ధూళిపాళ్ల...

నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)15- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వేజండ్ల గ్రామ ప్రజల త్రాగునీటి సమస్యను తీర్చేందుకు సుమారురరూ.8 లక్షల రూపాయలతో నిర్మించిన 2 మంచి నీటి బోర్లను పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని గ్రామాల్లోని ప్రతి సమస్యను ఇచ్చేందుకు ప్రభుత్వానిధులను మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ధూళిపాళ్ల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మైలా వెంకట రామరాజు,మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి అనంత లక్ష్మి నారాయణ, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఖాసిం , మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు షేక్ ఇనైతుల్లా, యూనిట్ ఇంచార్జులు గైరుబోయిన బసవయ్య , కుమార్ రెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి వేజండ్ల సుధాకర్ , మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఆలూరి సుబ్బయ్య, మండల తెలుగు యువత అధ్యక్షులు ఎండూరి అనిల్ కుమార్ , గుంటూరు జిల్లా తెలుగు యువత కార్యదర్శి దాసరి రాజేష్ ,బూత్ కన్వీనర్లు మోపర్తి అనిల్ కుమార్ ,దానబోయిన శ్రీనివాసరావు ,దొడ్డక వెంకటరావు,మల్లంపాటి నాగ భూషణం,షేక్ ఖాదర్ భాషా, షేక్ సిలార్ , షేక్ షఫాయుద్దీన్,గంజి రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు గవిని రవీంద్ర ,వార్డు మెంబర్లు షేక్ నసీమూన్( బషీద్) ,పఠాన్ గౌస్ ఖాన్ ,షేక్ ఇలహీ ,దాసరి నిర్మల ,రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ, మండల తెలుగుదేశం - జనసేన - బీజేపీ పార్టీల, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.






## కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న చట్రాపల్లి ఘటనలో గాయపడిన బాధితులకు మిత్రులతో పాటు వెళ్ళి పరామర్శించిన రింతాడ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్



నిజం న్యూస్ గూడెం కొత్తవీధి (సెప్టెంబర్ 15)అల్లూరి జిల్లా సెప్టెంబర్ ఇటీవల తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు విరిగిపడిన కొండ చరియాలు ఘటనలో గాయపడి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న బాధితులకు రింతాడ ఉప సర్పంచ్ సోమేష్ కుమార్ మిత్రులతో పాటు కలిసి ఆదివారం ఉదయం న విశాఖపట్నం కేజిహెచ్ హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించిన,ఆ బాధితులను ఓదారుస్తూ, అన్ని రకాలుగా మీ వెంట మేముంటామని మనోధైర్యం కల్పించడం జరిగింది.ఈ ఘటన బాధితుల సహాయం కొరకు విరాళాల కోసం దాతలను సంప్రదించగా స్పందించి...రోజువారీగా కిడ్డిబ్యాంక్ లో దాచుకున్న డబ్బులను చిన్న పిల్లలు ఇచ్చిన పెద్ద సహాయం మరియు మానవత్వంతో ముందుకు వచ్చి పే బ్యాక్ టు ది సొసైటీ అనే ఆలోచనతో ఆపదలో ఉన్న సాటి ఆదివాసి ప్రజలను సహాయం అందించడానికి మిత్రులు స్వచ్ఛందంగా ఇచ్చిన విరాళాల్లో కొంత మొత్తన్ని చిన్న సహాయంగా గాయపడి కొర్ర పండాన్న,సుమిత్ర, రామారావు,కృష్ణ,సుబ్బారావు, పార్వతి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న వారికి పండ్లుతో పాటు, ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయన్ని అందించారు. చికిత్సా కొరకు రక్తం అవసరమైతే రక్తదానం చేస్తాను. మనోధైర్యంగా ఉండండి చెప్పడం జరిగింది.గత్తుం సింహాద్రి నాయుడు, గేమ్మెలి వికాస్ మాష్టర్స్ మరియు రాజు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు









నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)15- సెప్టెంబర్

గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం మొదటి సంవ త్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్‌డే వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులకు యూనివర్సిటీ విధివిధానాలు, కల్చర్ గురించి పూర్తిగా అవగాహన కల్పించాలన్నారు. తమ యూనివర్సిటీలో విద్యార్థులు స్వేచ్ఛగా విద్య నభ్యసించ వచ్చునన్నారు. ఇక్కడ అధ్యాపకులు దగ్గర నుంచి వైస్ చాన్స్‌లర్ వరకు అందరూ అందుబాటులో ఉంటారని, మీకేమైనా ఇబ్బందులు తలెత్తితే మమ్మల్ని నేరుగా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు. విద్యార్థులు కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునే దిశగా సాగాలని, వైఫల్యాలను సైతం విజయానికి సోపానంగా మార్చుకోవాలని సూచించారు. సాహసాలు చేయడానికి ఎప్పుడూ వెనుకాడకూడదు. అప్పుడే గొప్ప విజయాలు సిద్ధిస్తాయన్నారు. విజయం అంటే కేవలం వ్యక్తిగతమే కాదు. సమాజంలోని పక్కవారిని ఉద్ధరించడమే నిజమైన విజయమన్నారు. జిజ్ఞాస, సమర్థ సమయ పాలన, బుద్ధి స్థిరత్వం, వేగంగా సంగ్రహించుకోగలగడం... ఇలా ఎన్నో అంశాలు మీ విజయాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. విద్యార్థులు వారి ఆలోచనలు, జ్ఞానాన్ని సహచర విద్యార్థులతో పంచుకుంటే అంతకుమించిన గొప్ప అధ్యయనం మరోటి ఉండదని పేర్కొన్నారు. విద్యార్థులు పెద్ద పెద్ద లక్ష్యాలు నిర్దేశించుకుని వాటిని అందుకునేందుకు పరుగిడాలని పిలుపునిచ్చారు. ఫ్రెషర్స్ డే సందర్భంగా మొదటి సంవత్సరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆటపాటలు, సంగీత వాయిద్యాలతో వర్సిటీ ప్రాంగణమంతా హోరెత్తిపోయింది. ఫ్రెషర్స్ డే వేడుకల్లో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దారకొండ దుప్పులవాడ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో జీకే వీధి మండల అధికారులు బృందం పర్యటన

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్ 15) గత 2 రోజులు నుండి సీలేరు,దుప్పులవాడ, ధారకొండ, గుమ్మిరేవులు గ్రామ పంచాయతీ లో తుపాను ప్రభావిత ప్రాంతాలు లో గౌరవ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మరియు పిఓ అభిషేక్ ఆదేశాలు మేరకు జి .కే వీధి మండలం మండల అధికారులు బృందం పర్యటన చెయ్యడం జరిగింది,ఈ 4 గ్రామ పంచాయతీ లో 435 ఎకరాలు పంట నష్టం జరిగింది అండి,54 ఇల్లు డామేజ్ అవ్వటం జరిగింది వీటిలో 7 ఇల్లు పూర్తి స్థా యి లో,47 పాక్షి కం గా దెబ్బతినడం జరిగింది,5 స్కూల్ బిల్డింగ్ లు దెబ్బతినడం జరిగింది,15 చెక్ డ్యామ్ లు దెబ్బతినడం జరిగింది,5 బ్రిడ్జ్ లు డామేజ్ అయ్యినయ్యే,5 చిన్న కల్వెర్ట్స్ దెబ్బతిన్నయ్యే సార్,గ్రావిటీ స్కీంలు 8 దెబ్బతినడం జరిగింది,అంగన్వాడీ బిల్డింగ్ 3 డామేజ్ అవ్వటం జరిగింది,3 తారు రోడ్డులు పాక్షికం గా దెబ్బతిన్నయ్యే,7 డబ్ల్యూ బి ఎం రోడ్డులు పాక్షికం గా దెబ్బతిన్నయ్యే అండి, 12 జతలు పశువులు,60 కోళ్లు మరణించడం జరిగింది అండి ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ ఎ .ఉమా మహేశ్వరరావు, ఈవో పిడిఆర్ జే.పాపారావు,తదితరులు పోలుగోన్నారు.

# ముంపుతో సహవాసం.. బతుకు దయనీయం







ఏలూరు సెప్టెంబర్ 15 (నిజం పత్రిక ప్రతినిధి) :

దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం వడ్డిగూడెం పంచాయతీ పరిధిలో రాళ్లపల్లి వారి పాలెం ఇంకా వరద ముంపులో నుండి చేరుకోలేదు. ఏలూరు జిల్లాలో బుడమేరు సృష్టించిన విపత్తు వడ్డిగూడెం పంచాయతీ పరిధిలోని రాళ్లపల్లి వారి పాలెం ప్రాంత ప్రజలను అతలాకుతలం చేసింది. వడ్డీ గూడెం గ్రామం పరిసర ప్రాంతాలు సగానికి పైగా మునిగిపోయాయి. నివాసితులు ఆస్తులు నష్టపోయారు. గృహపకరణాలకు భారీగా నష్టం జరిగింది. ముంపు గ్రామాలను దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సందర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని వరదలు, వర్షాల వల్ల నష్టపోయిన కుటుంబాలకు పరిహారం అందిస్తామని హామీ ఇచ్చారు మైలవరంలో కురిసిన భారీ వర్షాలకు పరివాహకంలో భారీగా వరదలు వచ్చాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా 35 వేల క్యూసెక్కులకు పైగా వరద నీరు వచ్చింది. పెదపాడు మండలంలో గండ్లు పడి వేల కుటుంబాలకు కన్నీరు మిగిల్చింది. మండలంలో లక్షలాది ఎకరాల్లో పంటలను నీటిపాలు చేసి రైతులకు కడగండ్లు మిగిల్చింది. బాధితులకు అండగా తామున్నామంటూ ఏలూరు సెయింట్ థెరీసా హై స్కూల్ విద్యార్థినిలు 100 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి ఒక రైస్ బ్యాగ్, బెడ్ షీట్, టవల్, ఫ్రూట్స్ గ్రామ సర్పంచ్ జయ మంగళ బేబీ నరసింహ, పెదపాడు మండల టిడిపి అధ్యక్షుడు రావేటి శ్రీనివాసరావు, గుడిపాడు ఎంపీటీసీ రంభ నాగరాజు, వడ్డిగూడెం టిడిపి నాయకుడు జయమంగళ వెంకటరాజు, జనసేన నాయకుడు ముంగర మూర్తి రాజు, గ్రామ పెద్దలు, టిడిపి, జనసేన, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఘనంగా ఇంజినీర్స్ డే వేడుకలు

**జీవితంలో ప్రతి విద్యార్థి కూడా విలువలతో కూడిన విజయం సాధించడం ముఖ్యమని కర్ణాటక %-% టుంకూర్‌లోని సీవోపీపీఆర్ఆర్ఓడీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్‌జీ చంద్రశేఖర్ అన్నారు.**











నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)15- సెప్టెంబర్

గుంటూరు జిల్లా,చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ, విజ్ఞాన్ లారా ఇంజినీరింగ్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ప్రఖ్యాత ఇంజినీరు, భారతరత్న అవార్డు గ్రహీత మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజినీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్ణాటక %-% టుంకూర్‌లోని సీవోపీపీఆర్ఆర్ఓడీ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఫౌండర్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ హెచ్‌జీ చంద్రశేఖర్ మాట్లాడుతూ మన దేశ భవిష్యత్, అభివృద్ధి మొత్తం యువత మీదే ఆధారపడి ఉందన్నారు. యువత తమ ఆలోచనలకు పదును పెట్టి సరికొత్త ఆవిష్కరణలకు పూనుకోవాలన్నారు. విద్యార్థులందరూ కష్టపడి చదవకుండా ఇష్టంతో ప్రయోగాలు చేయడం వలన సమాజంలో ఉన్న సమస్యలకు ఇంజినీరింగ్ రంగం ద్వారా పరిష్కారం వెతికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చన్నారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, రవాణా రంగం, తయారీ రంగం, వ్యవసాయం, ఆటో మొబైల్.... ఇలా ఏ రంగం తీసుకున్నా అందులో ఇంజినీర్ల పాత్రే ఎక్కువగా ఉంటుందన్నారు.

కొత్త ఆవిష్కరణలతో ముందుకు రండి : కర్ణాటకలోని టుంకూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్లు

విద్యార్థులందరూ సరికొత్త ఆవిష్కరణలతో ముందుకు రావాలని కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన కర్ణాటకలోని టుంకూర్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎం.వెంకటేశ్వర్లు అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి వారికొచ్చే ఆలోచనలలో ఒక్కటైనా ఆచరణలోనికి తీసుకురాగలిగితే అద్భుతాలు సృష్టించవచ్చునన్నారు. విద్యార్థులందరూ వారి ఆలోచనలను స్టార్టప్స్‌గానో, కంపెనీలతో అసోసియేట్ అవ్వడమో చేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నారు. సమాజానికి, ప్రజలకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు చేసే ఇంజినీర్లకు ఉజ్వల భవిష్యత్తు ఎప్పటికీ ఉంటుందన్నారు. భారతీయ ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకుంటే ప్రపంచ దేశాలను శాసించే సదావకాశం మన ముంగిట ఉంటుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులందరూ ముందుగా సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించాలన్నారు. ఆ తర్వాత సమస్యను ఏ విధంగా పరిష్కరించగలమో ఆలోచించాలన్నారు. విద్యార్థులందరూ నిర్వహణ నైపుణ్యాలు, కమ్యూనికేషన్, టెక్నాలజీలను అప్‌డేట్ చేసుకోవాలన్నారు. ప్రపంచం ఇంత వేగంగా ముందుకెళ్తుందంటే దానికి కారణం ఇంజినీర్లేనని పేర్కొన్నారు. విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ విద్యార్థులందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యలాగా రోజుకు 16 గంటలు కష్టపడాలన్నారు. ప్రస్తుతం దేశానికి మిలియన్ల మంది ఇంజినీర్ల అవసరం ఉందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి సరికొత్త టెక్నాలజీలను వినియోగించాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ఇంజినీర్ల పాత్ర ఎంతో కీలకమని, ఇంజినీరింగ్ విద్యార్థులంతా మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకుని సరికొత్త టెక్నాలజీలను ఆవిష్కరించాలన్నారు. అప్పుడే మోక్షగుండం విశ్వేశ్వరయ్య కన్న కలలు, ఆశయాలు సాకారమవుతాయన్నారు. విద్యార్థులు నిరంతరం కొత్త కోర్సులు నేర్చుకుంటూ ఉండాలన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ మాట్లాడుతూ ఇరిగేషన్ బ్లాక్ సిస్టమ్ అనే నూతన విధానాలను తీసుకువచ్చి వ్యర్థమైన నీటిని నిల్వచేసి తిరిగి ఉపయోగించే విధంగా విశ్వేశ్వరయ్య కృషి చేసారని కొనియాడారు. విశ్వేశ్వరయ్య సివిల్ ఇంజినీరుగా, ఆర్థికవేత్తగా, నీటి యాజమాన్య నిపుణుడిగా, డ్యాముల నిర్మాతగా, స్టేట్స్‌మన్‌గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దేశాభివృద్ధికి బాటలు వేశారని తెలిపారు. ఆటోమేటిక్ స్లూయిజ్ గేట్లను కనుగొన్నది ఆయనేనని, ఆ గేట్లు ఇరిగేషన్ వ్యవస్థలో పెను విప్లవంగా నిలిచాయన్నారు. ఇప్పటికీ ఇదే పరిజ్ఞానాన్ని జలాశయాల నిర్మాణంలో వినియోగిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన తన ఆలోచనలతో దేశానికి ఎంతో సేవ చేశారని, నీటి పారుదల వ్యవస్థలో దేశానికి తిరుగులేని పరిజ్ఞానాన్ని అందించారని పేర్కొన్నారు. ఈయన జన్మదినాన్ని మనదేశంతో పాటు శ్రీలంక, టాంజానియా దేశాలు కూడా ఈరోజును ఇంజనీర్స్ డేగా జరుపుకుంటారని తెలియజేసారు.

## కూటమిప్రభుత్వాన్ని ప్రజలు అదరిస్తుంటే చూసి తట్టుకోలేక అరకు ఎంఎల్ఏ బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డ బీజేపీ నాయకులు




చిరంజీవి.

నిజం న్యూస్ గూడెం కొత్త వీధి మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా (సెప్టెంబర్15

అరకు ఎంఎల్ఏ అర్థరహితమైన బురదజల్లే మాటలు మానుకోవాలి ఎన్డీయే ప్రభుత్వ%శీ% విమర్శించే హక్కు వైసీపీ ఎంఎల్ఏ లకు లేదు అని అల్లూరి సీతారామరాజు జిల్లా బీజేపీ ఉప అధ్యక్షుడు బో%శీ%డ్ల చిరంజీవి ధ్వజమెత్తారు ప్రకృతి వైపరీత్యాల వలన కలిగిన నష్టాలను మానవుడు అపగల శక్తి వుంటే ప్రపంచం తలకిందులు అవుతాదని ఎంఎల్ఏ గారికి తెలీదా అని చిరంజీవి ప్రశ్నించారు ఎన్డీయే ప్రభుత్వం పై విమర్శలు చేసే ముందు తమరి ప్రభుత్వ హయంలో జరిగిన నష్టాలు ఎందుకు గుర్తుకు రావడం లేదు. ఇదే ఏజెన్సీ ప్రాంతా ఆశ్రమ పాఠశాలలో ఒకరి తర్వాత ఒకరు విద్యార్దులు 30 నుండి 36 మంది చనిపోతే అప్పుడు %గ్గుజ% గా వున్నా మాత్యలింగం గారు నోరు ఎందుకు మెదపలేదు మరణాలపై విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు బీజేపీ పార్టీ డిమండ్ చేస్తే ఆరోజు మీకేందుకు స్పందించాలని చలనం పుట్టలేదు. జగన్ రూలింగ్ లో వర్షాల కారణంగా పంటలు పోయి రైతుకు రోడ్డుమీద కోస్తే. మీ.నాయకుడు ఆకాశం లో తిరిగి పర్యవేక్షించారు చివరకు పంటనష్టలకు అదుకోలేక చేతులు ఎత్తేసిన ప్రభుత్వం మీది కదాఅని ప్రశ్నించారు. రాత్రి అనక పగలు అనక వరద బాధితులను ఆదుకోవడంలో సహాయక చర్యలు చేపడుతూఎన్డీయే ప్రభుత్వం నిత్యం ప్రజలమధ్య వుండి సహాయక చర్యలు చేపడుతుంటే కనిపించడం లేదా ఎంఎల్ఏ గారు.తిమ్మిని బమ్మిని. బొమ్మిని తిమ్మిని చెయ్యాలని వైసీపీ నాయకులు శతవిధాల ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా 11కొండుకు పోయిన బుద్ధి రావడం లేదు. వరదలతో విలవిలలాడిన బాధితులకు దాతలు సహాయం చేస్తుంటే సహాయం ఇచ్చి సర్వీస్ చెయ్యాల్సింది పోయి విమర్శలు మీకు తగునా. రాష్ట్రం వరదలతో చుక్కుని వనికి పోతుంటే ఒక మాజీ ముఖ్యమంత్రి సుమారు అయిదు వందల కోట్లకు పైగా అస్థి పరుదుఅయ్యి వుండి వరద బాధితులకు ఒక్క కోటి రూపాయలు ఇవ్వడం అదికూడా పార్టీ ఫండ్ నుండి ఇవ్వడం మీ యొక్క వ్యక్తిత్వం ఎంటో తెలిసేలా చేసింది. ప్రజల మీద వైఎస్ఆర్ పార్టీ నాయకులకు అపార భక్తి భావం వున్నట్టు. భాగానే నటించారు కానీ ఫలితం శూన్యం లోకి ప్రయాణం 11కి చేరుకుంది. ఎంఎల్ఏ గారు కూటమి పై బురద జల్లే మీరూ ఒక కోటి రూపాయలు సహాయం చెయ్యొచ్చు గా. కూటమి నేతల్ని కాదని మీకు ఆదరించారు. ఆ నమ్మకాని అయిన నిలుపుకున్నట్టు అవుతుంది .మీరేమో చట్టసభలకు వెళ్లకుండా మీరూ చేస్తున్నా పనేంటి. గత నెలలో బెంగులూరు ప్యాలస్ లో వరద నిరు అదుపు చెయ్యడానికి వెళ్ళారా. వరదలతో రాష్ట్రం నిద్ర హారాలు లేకుండా తల్లడిల్లి పోతుంటే మీ పార్టీ తాజా ఎమ్మెల్యే లు మాజీ ఎంపీ లు మంత్రులు ఎవరైనా పటి%శీ%చుకున్నారా . విమర్శించే ముందు ఆత్మ పరిశీలన చేసుకుని మాట్లాడితే మంచిది మీరూ వయస్సులో పెద్దవారు . మిమ్మల్ని వ్యక్తి గతంగా కౌంటర్ చెయ్యడంలేదు పార్టీ పరంగానే స్పందించాను. చంద్రబాబు గారు పవన్ కళ్యాణ్ గారు ఒక విజన్ కలిగిన మరియు పనితనం ప్రజల నాడి తెలిసిన నాయకులు వారు ఆంధ్ర ప్రదేశ్ అన్ని విధాల అభివృద్ధిలోకి తీసుకురావడానికి మంచి నిర్ణయం కలిగివున్నారు వారి ఆలోచనకు నిర్ణయాలకు అణుగుణంగా భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం మద్దతుగా అంధ్రప్రదేశ్ ను ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నది .అప్పటి 2019 . 2024వైసీపీ పరిస్థితులకుకన్నా కూటమి ప్రభుత్వం లో చాలా మార్పు ఎవర్నెస్ కనిపిస్తోంది స్వయంగా మీకు తెలుసు పార్టీ పరంగా అంగీకరించలేరు కాబట్టే నిందలు మోపుతున్నారు . ఇక్కడున్నది ఎన్డీయే ప్రభుత్వం. కేవలం వైసీపీ లా ఎవరో ఒకరి ప్రభుత్వం కాదు. కూటమి పై బురద జల్లాలి అని చూస్తే రాష్ట్ర ప్రజలపై బురద జల్లినట్టే ఇలాంటి విమర్శలు మానుకోవాలి అని చిరంజీవి హితవు పలికారు.

# శోభాయమాన యాత్రలో డీజే సౌండ్ బాక్సులను ఉపయోగించరాదు

## - పెండ్యాలదేవేందర్,మహబూబాబాద్ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15,( నిజం న్యూస్)పట్టణ ప్రజలకు టౌన్ పోలీసు వారి నుంచి ముఖ్య గమనిక.గణేష్ ఉత్సవాల నిర్వహిస్తున్న కమిటీలకు, కమిటీ సభ్యులకు ప్రజలకు తెలియజేయునది ఏమనగా గణేష్ నిమజ్జనం దృశ్య శోభాయమాన యాత్ర నిర్వహించువారుఈ క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించాలి లేనిచో వారిపై చట్ట ప్రకారం చర్య తీసుకోగలము.శోభాయమాన యాత్రలో డీజే సౌండ్ బాక్స్ లను ఉపయోగించరాదు. ఇలా ఉపయోగించిన సౌండ్ బాక్సను సీజ్ చేయడమే కాకుండా వారిపై చట్ట ప్రకారం చర్యలుతీసుకోబడును.శోభాయమాన యాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమిటీ వారు కమిటీ సభ్యులు బాధ్యతవహించవలెను.విద్యుత్ తీగలను వచ్చే పోయే వాహనాలనుగమనించుకుంటూయాత్రనునిర్వహించవలెను.శోభాయమాన యాత్రలో అశ్లీల నృత్యాలు గానీ, మతవిద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలను గాని అట్టి పాటల్ని గాని ప్రదర్శించరాదు. శోభాయ మాన యాత్రలో బాణాసంచా కాల్చుట పూర్తిగా నిషేధము, ఇట్టి విషయాన్ని ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాము. నిమర్జనం సమయంలో నీటి వద్ద తగు జాగ్రత్తలు పాటించవలెను నీటి వద్దకు చిన్న పిల్లలను రానీయకుండా తగు జాగ్రత్తలు పాటిస్తూ నిమర్జన కార్యక్రమం చేయవలె నని పట్టణ సీఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు.

# తేలుకాటుకు వ్యక్తి మృతి

రామగుండం సెప్టెంబర్ 15,నిజం న్యూస్. పెద్దపల్లి జిల్లా: రామగుండం పట్టణంలోని, వివరాల్లోకి వెళ్తే స్థానిక 8 ఇంక్లైన్ కాలని కుమారస్వామి నగర్ కి చెందిన నల్లూరి కళ్యాణ్ అనే వ్యక్తి తేలుకాటుకు మృతి చెందాడు.తేదీ 11- 9- 2024 రోజున ఉదయం 10 గంటలకు,స్థానిక వెంకట్రావుపల్లి నర్సరీలో పనిచేస్తుండగా అతని కుడి కాలుకు తేలు కుట్టడం జరిగింది.వెంటనే అతన్ని చికిత్స కోసం స్థానిక అల్లూరు గవర్నమెంట్ హాస్పిటల్ కి తీసుకెళ్లగా డాక్టర్లు వెంటనే అతన్ని గోదావరిఖని గవర్నమెంట్ హాస్పిటల్ తీసుకొని వెళ్ళమని చెప్పారు.అక్కడ ప్రథమ చికిత్స చేసిన తర్వాత మెరుగైన చికిత్స కోసం అతన్ని హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ కు తరలించారు.ఈరోజు ఉదయం చికిత్స జరుగుతుండగా అతను మృతి చెందడం జరిగింది. అతని భార్య,ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి,తదుపరి దర్యాప్తు చేస్తున్నట్టు..టూ టౌన్ సీఐ ప్రసాదరావు తెలిపారు.

# నిమజ్జనం సమయంలో పాటించాల్సిన విషయాలు

రామగుండం సెప్టెంబర్ 15,నిజం న్యూస్. గణేష్ మండపనిర్వాకులు, భక్తులు,ప్రజలు నవరాత్రులు గణేశునికి సేవలు చేసి ఆ దేవుడు ఆశీర్వాదములు పొంది,నిమజ్జనం రోజు ఈ క్రింది సూచనలు పాటించలగరు.నిమజ్జనం రోజు నిర్వాహకులు అందరూ కూడా మండపం దగ్గర ఉండాలి.నిమజ్జనం కోసం ఏర్పాటు చేసిన వాహనానికి సంబంధించి వాహనం యొక్క కండిషన్ మరియు వాహనం డాక్యుమెంట్ సరిగా ఉన్నది/లేనిది చెక్ చేసుకోవాలి. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ పూర్తి వివరాలు తెలిసి ఉండాలి. అట్టి వాహన డ్రైవర్ ఎట్టి పరిస్థితుల్లో మద్యం తాగి ఉండరాదు.అట్టి వాహనానికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు ఉండాలి. వాహనంలో డీజిల్ సరిగా ఉన్నది/లేనిది చెక్ చేసుకోవాలి.అదేవిధంగా వాహనం యొక్క కండిషన్ కూడా చెక్ చేసుకోవాలి. మండపం నుంచి విగ్రహాన్ని వెహికల్ లో పెడుతున్నప్పుడు చిన్న పిల్లలను దూరంగా ఉంచాలి. అదేవిధంగా విగ్రహాన్ని ఊరేగిస్తున్నప్పుడు పిల్లలను వెహికల్ పైన కూర్చోబెట్టినప్పుడు,వారి తల్లిదండ్రులు దగ్గరలోనే ఉండాలి మద్యం సేవించి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన రాదు.దేవుడి పాటలు మాత్రమే వేయాలిఎట్టి పరిస్థితుల్లో కూడా డిజె(డీ జే) సౌండ్ సిస్టం ఉపయోగించరాదు. ఒకవేళ డిజె సౌండ్ సిస్టం ఉపయోగించినట్లయితే,వెంటనే డీ జే ను సీజ్ చేసి వారిపైన చట్ట ప్రకారమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.వాహనాలలో గానేఅహుని విగ్రహాల మధ్యాన్నం 2గంటల వరకు వాహనం లోకి ఎక్కించి ఉరేగిపుగా నిమజ్జనానికి తీసుకు వెళ్ళాలి.నిమజ్జనం ప్రదేశంలో ఫోటోలు సెల్ఫీల కోసం భూమి కూడటం విగ్రహం నిమజ్జనం చేస్తున్నప్పుడు ఫోటోలు తీస్తూ సెల్ఫీలు తీస్తూ ఉండరాదు.నిమజ్జనం ప్రదేశంలో పోలీసు వారి సూచనలు పాటిస్తూ..విగ్రహాన్ని నిమర్జనం చేయాలి. చిన్నపిల్లలను నిమర్జనం ప్రదేశానికి రానీయకూడదు. పోలీసు వారు చూపించిన సూచనలు పాటిస్తూ...ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరుకుంటూ..ఇంద్రసేనారెడ్డి.సీ ఐ గోదావరిఖని 1-టౌన్ పోలీస్.

# వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



రామగుండం సెప్టెంబర్ 15,నిజం న్యూస్. గోదావరిఖని పట్టణంలో..15/09/2024 శనివారం అనగా ఆదివారం రోజున పలు డివిజన్ లో.. వినాయక చవితి ని పురస్కరించుకొని, గణపతి మండపాలను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు కాలనీ వాసులకు అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ పర్యటిస్తూ..పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుడికి కొబ్బరికాయలు,కొట్టి మొక్కుబడి చెల్లించి గణనాథుని కరుణతో ప్రజలంతా..అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కి యూత్ సభ్యులు పెద్దమనుషులు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో భక్తులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు,పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# గణేశ్ నిమజ్జనంపై కలెక్టర్ కీలక సూచనలు



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) సెప్టెంబర్ 15: గణేష్ నిమజ్జనంను ఉద్దేశించి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భక్తులు గణేశ్ శోభాయాత్ర, నిమజ్జనంలో విద్యుత్, నీటి ప్రవాహ ప్రాంతాలలో నిర్లక్ష్యం వహించొద్దని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. జిల్లా యంత్రాంగం అందిస్తున్న సలహాలు,సూచనలు తప్పక పాటించాలన్నారు. నిమజ్జనానికి కాళేశ్వరం గోదావరి ఘాట్ వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మండపాల నిర్వాహకులు తమతో వచ్చే భక్తులను తీసుకెళ్లడంతో పాటు వారిని తిరిగి క్షేమంగా ఇంటికే చేర్చే వరకు బాధ్యతగా వ్యవహరించాలన్నారు.

# మానవత్వం చాటుకున్న కలెక్టర్ గుగులోతు రవి నాయక్



- వరద నష్టాలకు పుట్టిన గడ్డ అతలాకుతల మైనందున తన గ్రామాన్ని ఆదుకున్న ఐఏఎస్
- 60 కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ చేసిన రవి నాయక్
- 60 కుటుంబాలకు దుప్పట్లు పంచిన తదుపరి గ్రామ మొత్తానికి సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసిన రవి నాయక్
- తన సొంత గ్రామానికి ఎప్పుడు అండగా ఉంటానని తెలిపిన రవి నాయక్
- గుగులోతు రవి నాయక్, ఐఏఎస్, తెలంగాణ పొల్యూషన్ బోర్డ్ మెంబర్.

స్టేట్ బ్యూరో సెప్టెంబర్ 15 (నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని తండా ధర్మారం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారామ తండాలో ఈ మధ్యకాలంలో ఈ గ్రామాలలో వరదలవలన తీవ్ర నష్టం జరిగిన బాధితులకు తన సొంత గ్రామానికి జరిగిన నష్టానికి తీవ్రంగా చలించి తన వంతు సహాయంగా గ్రామంలోని 60 కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రెండేసి చొప్పున దుప్పట్లు పంపిణీ చేసిన గుగులోతు రవి నాయక్ తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్. సీతారాం తండా ప్రజలందరికీ భోజనాలు ఏర్పాటు చేస్తూ వారితో పాటు తాను కూడా సహపంక్తి భోజనంలో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ గుగులోతు అరుణా రాంబాబు, గుగులోతు కోబల్ సింగ్, మాజీ సర్పంచ్ లక్ష్మీ లక్పతి నాయక్, గూగులోతు వెంకన్న, గుగులోతు వీరన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కాసులకు కక్కుర్తి పడి అమ్ముడుపోయిన జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిడి

- బదిలీలు అయి నెల రోజులు గడుస్తున్నా వెళ్ళని కొంతమంది ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్లు.
- గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లల భవిష్యత్తు ఏంటి?.
- వారం రోజులలో బదిలీ అయినా ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్లు వారి స్థానాలకు వెళ్లకుంటే డిడి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరిక.
- పట్టించుకోని జిల్లా కలెక్టర్ పట్టించుకోని జిల్లా కలెక్టర్.
- బోడ రమేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో జరుగుతున్న అవినీతి, అక్రమాల గురించి ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్ నాయక్ మాట్లాడుతూ, గిరిజన సంక్షేమ శాఖ లో సాధారణ కౌన్సిలింగ్ ద్వారా బదిలీ అయి దాదాపుగా నెల రోజులుగా కావస్తున్న కూడా కొంతమంది ఉపాధ్యాయులు , జూనియర్ అసిస్టెంట్లు గతంలో అవినీతి అక్రమాలకు పాల్పడి అలవాటు పడ్డవారు. డబ్బు బలంతో తాము దోచుకున్న దాంట్లో కొంత మొత్తంలో డిడికు మూట చెప్పడం వల్ల తమకు బదిలీలైన స్థానం కు వెళ్లడం లేదన్నారు. వారు మరల 10 సంవత్సరాలు ఆశ్రమ పాఠశాలలో చదువుకునే పేద పిల్లల నోరు కొట్టి అక్రమంగా సంపాదించుకోవచ్చని ఆలోచనతో తమకు బదిలీ అయిన స్థానానికి వెళ్లడం లేదు. ఈ ప్రక్రియలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ డిడి కి తన వాటా తనకు వచ్చినందున ఆయన కూడా బదలీలపై వెళ్ళని ఉద్యోగులపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. స్థానచలనం అయిన కొంతమంది ఉపాధ్యాయులు, జూనియర్ అసిస్టెంట్లు బదిలీలపై వెళ్లకపోవడం వల్ల గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సకాలంలో చదువులు అందక వారి భవిష్యత్తు అంధకారంలోకి వెళుతుందని అన్నారు. ఈ విషయంలో గతంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన కూడా ఫలితం లేకపోయింది. స్థానచలనం అయిన ఉపాధ్యాయులు జూనియర్ అసిస్టెంట్లు బదలీలపై వెళ్లకపోవడంలో అసలు ఆంతర్యం ఏముంది అని ప్రశ్నించారు. వారం రోజుల లోపల స్థానచలనం అయిన ఉపాధ్యాయులు జూనియర్ అసిస్టెంట్లు వారికి బదిలీ అయిన ప్రదేశాలకు వెళ్లకపోతే జిల్లా గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయాన్ని వందల మందితోని ముట్టడి చేస్తామని మహబూబాబాద్ జిల్లా కమిటీ తరఫున హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భూక్య బాలాజీ నాయక్, జిల్లా కార్యదర్శి జాటోతు వెంకన్న నాయక్, టౌన్ అధ్యక్షులు హాతిరామ్ నాయక్, జిల్లా యువజన అధ్యక్షుడు ధరావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో గణేష్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీ చర్యలు





రామగుండం సెప్టెంబర్ 15 నిజం న్యూస్. డ్రోన్ కెమెరా,సిసి కెమెరాల నిఘా నిఘాలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర పెద్దపల్లి, సుల్తానాబాద్ మంథని, గోదావరిఖని లో నిమజ్జోత్సవం జరిగే ప్రదేశాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్ గణేశ్ నవరాత్రులు ముగించుకొని రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి వివిధ ప్రాంతాల వద్ద నిమజ్జనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా,ఎలాంటి అవాంచనియా సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన భద్రత,బందోబస్త్ ఏర్పాట్లు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్,ఐజి తెలిపారు. ఈ రోజు పెద్దపల్లి పట్టణం మినీ ట్యాంక్ బండ్,సుల్తానాబాద్ పట్టణ కేంద్రం లోని చెరువు, మంథని పట్టణం లోని గోదావరి వద్ద,గోదావరిఖని గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలను,నిమజ్జన శోభయాత్ర జరిగే రూట్ ను పోలీస్ కమీషనర్ పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్,ఇతర ప్రభుత్వ శాఖ ల అధికారులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ....నిమజ్జన సమయంలో పోలీసు వారి యొక్క సూచనలకు అనుగుణముగా నిర్వాహకులు,ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంతముగా నిమజ్జన కార్యక్రమం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు.పోలీసు శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, పోలీసు పికెట్లు,ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మత్తు,ఫ్లడ్ లైట్లు, క్రేన్లు,మంచినీటి వసతి ఏర్పాటు చేశామని, నిమజ్జనం జరిగే ప్రాంతాల్లో గజ ఈతగాళ్ల అందుబాటులో ఉంటారన్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లను చేయడం జరిగింది అన్నారు.అన్ని ప్రాంతాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో గణేష్ నిమజ్జన ఊరేగింపు ఉంటుందన్నారు.నిమజ్జన శోభాయాత్ర రూట్, ట్రాఫిక్ డైవర్షన్లకు కి సంబందించిన రూట్ మ్యాప్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొదటిసారిగా నిమజ్జన శోభాయాత్ర కు సంబంధించి డ్రోన్ కెమెరాతో పర్యవేక్షించడం జరుగుతుందని ఎక్కడైనా ట్రాఫిక్ సమస్య ఏర్పడిన లేదా శోభాయాత్రలో వాహనాల మూమెంట్ ను పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.గణేష్ ఉత్సవ కమిటీలు త్వరిత గతిన పూజలు ముగించి వెలుతురు ఉండగానే తమ విగ్రహాలను జాగ్రత్తగా తరలించాలని ఊరేగింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని చిన్న పిల్లలు మహిళలు శోభ యాత్ర లో పాల్గొంటే ప్రమాదాలు జరగకుండా చూడాలని అలాగే ట్రాక్టర్ల,లారీల పై,ఇతర వాహనాలపై వచ్చే చిన్నారులు జాగ్రత్తగా ప్రయాణించాలని కాళ్లు చేతులు క్రిందకు వేలాడస్తు ప్రయాణం సాగించవద్దని పొరపాటున కాలుజారి పడిపోతే ప్రమాదం సంభవిస్తుందని అన్నారు.నిమజ్జనం సమయంలో,క్రేన్ సహాయంతో నిమజ్జనం చేసే సమయంలో యువత చిన్నారులు మహిళలు అప్రమత్తంగా ఉండాలని సహాయకులు అందుబాటులో ఉండాలని అన్నారు.నిమజ్జనం సందర్భంగా ఊరేగింపు సమయంలో డీజేలు, బాణాసంచా కాల్చడం వంటివి నిషేధమని సూచించారు.నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా రద్దీగా ఉండే ప్రదేశాలలో ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవడం జరిగింది అన్నారు. ముఖ్యంగా ఉత్సవ కమిటీ సభ్యులు బాధ్యతగా నియమ నిబంధనలను పాటిస్తూ పోలీసు వారి సూచనలను పాటించాలని కోరారు.చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.భక్తిశ్రద్ధలతో నవరాత్రులను ముగించుకొని ఆఖరున జరిగే నిమజ్జన కార్యక్రమాన్ని మత సామరస్యంతో,శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.సీపీ వెంట,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, పెద్దపల్లి ఏసీపీ జి.కృష్ణ, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్,పెద్దపల్లి ఎస్ఐ లక్ష్మణ్, సుల్తానాబాద్ సీఐ సుబ్బా రెడ్డి, మంథని సీఐ రాజు,గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలను సందర్శించిన మనాలి ఠాగూర్



రామగుండం సెప్టెంబర్ 15, నిజం న్యూస్. గోదావరిఖని పట్టణంలో,15/09/2024 ఆదివారం రోజున పలు డివిజన్ లో వినాయక చవితి ని పురస్కరించుకొని గణపతి మండపాలను ఏర్పాటు చేసి గణపతి విగ్రహాలను ప్రతిష్టించి,ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులకు కాలనీ వాసులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ పర్యటిస్తూ...పలు వినాయక మండపాలను సందర్శించారు. గణనాథుడికి కొబ్బరికాయ కొట్టి,మొక్కుబడి చెల్లించి గణనాథుని కరుణతో ప్రజలంతా..అష్ట ఐశ్వర్యాలు,సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాగూర్ కి యూత్ సభ్యులు,పెద్దమనుషులు, శాలువాతో..సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకురాలు కార్పొరేటర్లు,పెద్ద మనుషులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి పనులను బిజెపి మాజీ బీసీ కమిషనర్ ఆచారి



కల్వకుర్తి పట్టణం సెప్టెంబర్ 15 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలో బిజెపి మాజీ బీసీ కమిషనర్ తల్లోజి ఆచారి పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది ముందుగా హైదరాబాద్ టు నంద్యాల జాతీయ రహదారి పనులు కల్వకుర్తి పట్టణ సమీపంలో హైవే బ్రిడ్జి పనులను పరిశీలించి పనులను నాణ్యతతో శరవేగంగా చేయించాలని కాంట్రాక్టర్లతో మాట్లాడడం జరిగింది. కల్వకుర్తి పట్టణంలోని పలుగణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాలను సందర్శించిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి గాంధీ నగర్, విద్యా నగర్, లోని పలు గణేష్ మండపాలను మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సందర్శించి, గణనాథులకి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆచారి ని ఘనంగా సత్కరించారు. ఆ లంబోదరుని ఆశీస్సులతో విఘ్నాలన్ని తొలగిపోయి, ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ఆకాంక్షించారు. ఆయన వెంట బీజేపీ నాయకులు బీజేపీ పార్టీ సీనియర్ లీడర్ రాంభూపాల్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రాఘవేందర్, చందు ముదిరాజ్, కృష్ణ గౌడ్, అభిలాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీధర్,బాబీ, రవి రాథోడ్, ప్రశాంత్ నాయకులు ఉన్నారు.

## జగిత్యాల ప్రెస్ క్లబ్ కు 2 ఎయిర్ కండిషనర్లు వితరణ...



జగిత్యాల, సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇటీవల నూతనంగా నిర్మించిన ప్రెస్ క్లబ్ భవనానికి అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి సౌజన్యంతో రెండు 1.5 టన్ ఎయిర్ కండిషనర్లు అందజేసిన అల్ఫోర్స్ సిబ్బంది...

## కూచిపూడి నాట్యములో అబ్దుల్లాపూర్ ఆణిముత్యం

### - మోక్షేశ్వరుని (కర్ర గణపతి)సన్నిధిలో బెడ్డహితిక నృత్య ప్రదర్శన
### - హితికనృత్యానికి గ్రామస్తుల అభినందనల వెల్లువ



నిర్మల్ బ్యూరో సెప్టెంబర్ 15 ( నిజం చెపుదాం ప్రతినిధి )గగనం గగనానికే సాటి ఆకాశం ఆకాశానికే సాటి బెడ్డ హితిక బెడ్డ హితికనే సాటి అన్న పదానికి నిలువెత్తు నిదర్శనం ఈబెడ్డ హితిక కూచిపూడి నృత్య ప్రదర్శనలో రవీంద్ర కళాక్షేత్రం హైదరాబాద్, దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో సరస్వతి అమ్మవారి క్షేత్రం బాసర, జోగులాంబ దేవి గద్వాల రవీంద్ర భారతి లో గురు వందనం నిత్య కౌటిల్యుడు సైతం నాట్య ప్రదర్శన చేసి తన ప్రతిభను వెలికి తీసింది ఇలా అనేక వేదికలలో కూచిపూడి నృత్య ప్రదర్శన చేసి తనదైన శైలిలో అబ్బురపరుస్తుంది ఈ హితిక నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని అబ్దుల్లాపూర్ గ్రామంలో మోక్ష కర్ర గణపతి సన్నిధిలో శనివారం రాత్రి వినాయక కౌతం, శివతాండవ స్తుతి, ముదాకరాగ మోదక, గానలపై ఆమె నృత్య ప్రదర్శన చేసి అందర్నీ అబ్బురపరిచింది ఇదే గ్రామానికి చెందిన బెడ్డ హితిక బెడ్డ సాయన్న విజయ గార్ల కుమార్తె బెడ్డ హితికను గ్రామ అభివృద్ధి కమిటీ మరియు మోక్ష కర్ర గణపతి ఆలయ కమిటీ తో పాటు గ్రామస్తులు అభినందించారు ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ రానున్న రెండు నెలల్లో కూచిపూడి నాట్య ప్రదర్శన చేయడానికి శ్రీలంక,ఆస్ట్రేలియా దేశాలకు వెళుతున్నట్లు వారు తెలిపారు

## ఘనంగా పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ జన్మదిన వేడుకలు



మహేశ్వరం, సెప్టెంబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి మనోహర్ జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా జరుపుకున్నారు. మహేశ్వరం మండల కేంద్రంలోని వత్తుల రఘుపతి కన్వెన్షన్ హాల్ లో జరిగిన జన్మదిన వేడుకలలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, స్నేహితులు బంధువులు, వివిధ రాజకీయ నాయకులు ఆయన జన్మదిన వేడుకలలో పాల్గొని ఆయన ఘనంగా సన్మానించారు.

## దొడ్డ రామారావు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రేగా





పినపాక సెప్టెంబర్ 15(నిజం చెపుతాం )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకభద్రాద్రికొత్తగూడెం,పినపాకమండలం గోపాలరావు పేట గ్రామానికి చెందిన దొడ్డ రామారావు కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు పినపాక మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు శనివారం వారి స్వగృహానికి వెళ్లి దొడ్డ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వారి కుమారులు దొడ్డ లక్ష్మణకుమార్ , దిలీప్ కుమార్ లని పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డ రామారావు మండలంలో మంచి వ్యాపారవేత్తగా పేరు ప్రఖ్యాతలు పొందారని వారి మరణం తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బుస్సి శ్రీనివాసరావు,కటకం గణేష్, సూర నరసింహారావు, జలగం రాములు, నగేష్,సతీష్,దిలీప్,సతీష్,మల్లేష్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## సి. పి. ఎస్ అంతం... మా పంతం...

### - న్యూ ఢిల్లీ లో "మాచన" గళం.



మహేశ్వరం,సెప్టెంబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి:న్యూ డిల్లి వేదికగా ఓల్డ్ పెన్షన్ స్కీమ్ పునరుద్ధరణ కోసం సమర శంఖం పూరించామని,ఇక న్యూ పెన్షన్ స్కీమ్ రద్దు కు పాలకులు నిర్ణయం తీసుకోకతప్పదనీ నేషనల్ ఓల్డ్ పెన్షన్ రెస్టోరేశన్ యునైటెడ్ ఫ్రంట్ (ఎన్ ఓ పీ ఆర్ యూ ఎఫ్)తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాచన రఘునందన్ పునరుద్ఘాటించారు. ఆదివారం ఆయన న్యూ ఢిల్లీ లో ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు బి .పి రావత్ ను ఆయన కలిశారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ..సోమవారం దేశ రాజధాని లో జరిగే సదస్సు లో..న్యూ పెన్షన్ స్కీమ్ వద్దు, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ కూడా వద్దు, పాత పింఛను పథకం అమలు చేయాల్సిందే అని ముక్త కంఠం తో తమ ఘోష ను ప్రధాని కార్యాలయానికి వినిపించేలా సమర శంఖం పూరిస్తున్నామని ఆయన చెప్పారు. పాత పెన్షన్ పథకం అమలు చేసే దాకా పోరాటం కొనసాగిస్తామని ఆయన హెచ్చరించారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సెమినార్ ను జయప్రదం చేయండి

### - బి. దత్తు నాయక్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.



మహేశ్వరం, సెప్టెంబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి:తుక్కుగూడ పట్టణ కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్ర సెమినార్ ను ఆర్థిక విధానం ప్రజల కోసమా, లాభాల కోసమా , రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు సెప్టెంబర్ 23, 24 తేదీలలో జరుగుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఫ్యాబ్ సిటీ, తుక్కుగూడ లో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బి. దత్తు నాయక్ మాట్లాడుతూ... సెప్టెంబర్ 23 న తుక్కుగూడ ఎస్. ఎన్ గ్రాండ్ లో రాష్ట్ర సెమినార్ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ మాజీ ఎమ్మెల్సీ హాజరవుతున్నారని అన్నారు. కార్మికుల జీవన స్థితిగతులు, వారి ఆర్థిక పరిస్థితులు పరిణామ క్రమంలో మారుతున్న పరిస్థితులలు, కార్మిక చట్టాలు, లేబర్ కోడ్స్, కార్మికుల ఉద్యోగ భద్రత, మహిళా కార్మికుల కు రక్షణ, ఎనిమిది గంటల పని విధానం, కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్, గ్రాడివిటీ, భవన నిర్మాణ కార్మికుల జీవన విధానం వంటి అనేక అంశాలపై తుక్కుగూడ పట్టణంలో రాష్ట్ర సెమినార్ లో చర్చించడం జరుగుతుందని అన్నారు.కార్మికులు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి కే. రాజు , వైట్ క్లిప్ యూనియన్ ప్రధాన కార్యదర్శి %చీ%. యాదగిరి, సురం గుట్ట ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. సురేష్, యూనియన్ నాయకులు భారతి, కల్పన, కృష్ణవేణి, అనురాధ, రాణి, పాండు, భాను, రాములు, సాయి, బాలు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను సందర్శించిన రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీన్ రెడ్డి



జూబిలీ హీల్స్ సెప్టెంబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: జూబిలీ హీల్స్ నియాజకవర్గం రహ్మతనగర్ డివిజన్ లోని వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కార్మిక నగర్ వినాయక నగర్, %ఎతీ% నగర్ కమలానగర్ రాజీవ్ గాంధీ నగర్ లో ఏర్పాటు చేసిన వివిధ మండపాలలో గణనాధులను దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథిగా కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అజారుద్దీన్ కుమారుడు అసద్ తో కలిసి రహమత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ సీన్ రెడ్డి పాల్గొని స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు భక్తజనం, బస్తీ వాసులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



**గణనాధుని పూజలో పాల్గొన జూబ్లీహిల్స్ శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్**

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: జూబ్లీహిల్స్ శాసనసభ్యులు బీఆర్ఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోరబండ డివిజన్ లోని సాయిబాబా నగర్ నందు రాము నాయక్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి మండపం వద్ద ప్రత్యేక పూజలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోరబండ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ మోహన్ విజయ్ కుమార్ రాము నాయక్ నవీన్ నాయక్ దేవమని శ్రీలక్ష్మి మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయం

### - రజక సంఘం నాయకులు శ్రీరాములు



చేవెళ్ల, సెప్టెంబర్ 15 (నిజం న్యూస్) : భూమి కోసం, భుక్తి కోసం, ప్రజల విముక్తి కోసం నిజాం దొరలను ఎదురించి దొరల గడీలను గడగడలాడించిన తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ పేరును రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ లోని కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి పెట్టడం హర్షణీయమని చేవెళ్ల రజక సంఘం నాయకులు శ్రీరాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన చేవెళ్లలో నిజం న్యూస్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మకు సమాజంలో సముచితమైన స్థానం దక్కడం చరిత్రలో మహనీయులను గౌరవించుకోవడమేనని హర్షం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఐలమ్మ జయంతి, వర్ధంతులను అధికారికంగా నిర్వహిస్తుండగా, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి ఐలమ్మ పేరు పెట్టడం ఎంతో చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. ఈ క్రమంలో సాహసోపేత నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేయాలని రాష్ట్రంలోని రజక సంఘాల నాయకులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## హనుమాన్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదానం

### - కార్యక్రమాన్ని ప్రారంభించిన స్థానిక కాంగ్రెస్ యువ నాయకులు వెంకటేష్ బాబు



చేవెళ్ల, సెప్టెంబర్ 15 (నిజం న్యూస్) :చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామ 7 మరియు 8 వార్డు కాలనీల నందు వినాయక చవితి సందర్భంగా హనుమాన్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం వినాయక నిమర్జనం సందర్భంగా శనివారం నాడు సాయంత్రం హనుమాన్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కాంగ్రెస్ యువ నాయకులు వెంకటేష్ బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ.. యూత్ అంతా కలిసి వినాయక నవరాత్రులు నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని, దానితో పాటుగానే వినాయకుడి నిమర్జనం కార్యక్రమానికి పోలీసు వారు చేపట్టిన నియమ నిబంధనలు పాటిస్తూ వినాయక నిమర్జనాన్ని నిర్వహించాలని వారు పేర్కొన్నారు. ఈ మహా అన్నదాన కార్యక్రమంలో నవీన్ గౌడ్, తరుణ్, శేఖర్, రాము, నగేష్, ప్రవీణ్ గౌడ్, నర్సిములు, వెంకటయ్య, లక్ష్మీప్రసాద్, నర్సిములు, బాలు, హన్మంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సెంటర్ రూపా ఆటోమొబైల్స్ ఆధ్వర్యంలో మహా అన్న ప్రసాదం కార్యక్రమం

### - అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన రూప ఆటో మొబైల్స్ ప్రోప్రేటర్ రఘురాం రాజేశ్వరి దంపతులు.




భద్రాచలం సెప్టెంబర్ 15 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం మండలంలో శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక ప్రథమ నవరాత్రి మహోత్సవంలో భాగంగా అంబేద్కర్ సెంటర్ రూపా ఆటోమొబైల్స్ లో కొలువైన వినాయక మండప కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా విచ్చేసి విఘ్నేశ్వరుని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి రూపా ఆటోమొబైల్స్ ప్రోపరేటర్ రఘురాం రాజేశ్వరి మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రూపా ఆటోమొబైల్స్ కమిటీ సభ్యులు అప్పారావు, రెడ్డి, శివ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి.. లేకుంటే పోరాటం తప్పదు

### - ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు ) అధ్యక్షురాలు పూజారి సామ్రాజ్యం

చర్ల ప్రతినిధి.సెప్టెంబర్ 15 (నిజం న్యూస్ ) మండలంలోని పెద్దమిడిసీలేరు పంచాయతీ పరిధిలో నివెన్ కొత్తూరు గ్రామ సమస్యలు పరిష్కరించాలని (పిఓడ భ్యు) ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు పూజారి సామ్రాజ్యం ఆదివారం డిమాండ్ చేశారు. గ్రామంలో పంచాయతీ వారు నీరు అందించడంలో ఆలస్యం అయిన సందర్భల్లో గ్రామంలో మంచి నీటి బావి ఉన్నందున ప్రజలకు నీటి ఎద్దడి ఉండేది కాదని ఆమె తెలిపారు. కాలక్రమేనా ఈ బావిలో చెత్తాచెదారం వర్షపునీరు చేరి బావి శిథిలావస్థకు చేరుకోవటంతో మంచినీటి కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు . బావిలో పూడిక సి మంచినీటి ఎద్దడి లేకుండా త్రాగునీరు అందించాలని అన్నారు గ్రామస్తులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకున్న పాపానలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ అధికారులు నిధులు లేవని నిధులు వచ్చినప్పుడే చేస్తామని చెప్పడం సరైన పద్ధతి కాదని అన్నారు. గ్రామంలో ఉన్న స్మశాన వాటికకు వెళ్లేదారిలో రోడ్డు లేని కారణంగా గుంతలు గుంతలుగా వర్షం వస్తే మోకాళ్ళబంటి బురద ఉంటుందని అట్టి సమస్యను కూడా తక్షణమే పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కొండ కౌశిక్ ,కార్మిక సంఘం నాయకులు చెన్నం మోహన్, మహిళా సంఘం నాయకులు భాగ్యలక్ష్మి, రమణ, తదితరులు పాల్గొన్నారు.


## పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు..



భద్రాచలం సెప్టెంబర్ 15 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:పాల్వంచ మండలం, కేశవాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు ఆదివారం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు అమ్మ వారిని దర్శించుకున్నారు. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించినారు. మరియు అన్నప్రాశనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదములను స్వీకరించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశాల మేరకు భక్తులకు అవసర క్యూలైన్స్, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను సిబ్బంది పర్యవేక్షించినారు.ఈ నెల 18 న దేవాలయంలో చండీహోమం శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు "చండీహోమం" తేది: 18.09.2024, బుధవారం జరుపబడును. ఈ చండీహోమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టైశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్ధిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహోమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516.00 చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీ హోమంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హోమం చేయబడును. హోమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు అనగా మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెను. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించగలరు అని కోరారు.

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతం

### - భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గ్యారా నాగరాజు



జూబిలీ హీల్స్ సెప్టెంబర్ 15 నిజం, న్యూస్ ప్రతినిధి: జూబిలీ హీల్స్ నియాజకవర్గం రహ్మతనగర్ డివిజన్ లోని వినాయక చవితి సదర్బంగా తేదీ14/09/2024 శ్రీ భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటుచేసిన వినాయక మండపంలో భారీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమం విజయవంతంగా జరిగినది. ఇట్టి కార్యక్రమంలో భగత్ సింగ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గ్యారా నాగరాజు మరియు కమిటీ సభ్యులు ప్రధాన కార్యదర్శి కొండాపురం నాగరాజు ఆర్.శ్రీహరి బి శ్రీనివాస్ గ్యార పరశురాం పాండు బి శ్రీశైలం ఎం దిలీప్ ఎం సాయిబాబా బి శ్రీనివాస్ వై కిరణ్ బాబు ఆర్ శ్రీహరి ఎం నరేష్ కే.రాజేష్ కే.నవీన్ ఎన్.మనోహర్ చింటూ అవినాష్ గ, దుర్గాప్రసాద్ ఉదయ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా ... కలెక్టరేట్ లో ఏం జరుగుతుంది



మాడ్గుల సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం): రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ధరణి ఆపరేటర్లదే దందాగా మారిందని జిల్లాలోని వివిధ మండలాలలో సామాన్య ప్రజలు ధరణి ఆపరేటర్ల పై దుమ్మెత్తి పోస్తున్నారు.గత ప్రభుత్వ హయాంలో రైతులకు అనువుగా ఉండే ధరణి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకురావడంతో ఇదే అదునుగా భావించి కలెక్టరేట్ లో ధరణి ఆపరేటర్లుగా విధులు నిర్వహించే సిబ్బంది వ్యాపారంగా మార్చుకొని రైతుల పట్టా భూమిని గైరాను భూమిగా, గైరాను భూమిని పట్టా భూమిగా, పట్టా భూమిని ప్రోబిటేట్లో నమోదు చేసి, భూమి లేకున్నా కొత్త సర్వే నెంబర్లు సృష్టించి ధరణిలో నమోదు చేసి కోట్ల రూపాయలు దండుకొని ధరణి వ్యవస్థను దరిద్రంగా మార్చిన ఘనత ధరణి ఆపరేటర్లకే దక్కుతుందని జిల్లాలోని వివిధ మండలాలలోని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల మాడ్గుల మండలంలోని ఓ గ్రామంలో సర్వే నెంబర్లకు పొంతన లేకుండా కొత్త సర్వే నెంబర్లు సృష్టించి కొన్ని ఎకరాల భూమి ధరణిలో నమోదు చేసి లక్షల రూపాయలు ధరణి ఆపరేటర్లు దండుకున్నట్టు మండలంలో జోరుగా ప్రజలు చర్చించుకుంటున్నట్టు విశ్వాసనీయ సమాచారం.కలెక్టరేట్ కార్యాలయంలో ఇంత తతంగం జరుగుతున్న సంబంధిత అధికారుల మౌనం వెనుక మతలబ్ ఏమిటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఈ విషయంపై అక్రమాలకు పాల్పడుతున్న ధరణి ఆపరేటర్ల పై సంబంధిత అధికారులు ఎలాంటి చర్య తీసుకుంటారో జిల్లా ప్రజలు వేచి చూడాల్సిందే.

## సాయి భగవాన్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



అమీన్పూర్ సెప్టెంబర్ 15(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ బీరంగూడ పరిధిలోని సాయి భగవాన్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. అన్నదాత అమీన్పూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది, గత 15 సంవత్సరాలుగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నవరాత్రి ఉత్సవాలను ఏర్పాటు చేస్తామని సాయి భగవాన్ కాలనీ వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు కృష్ణ గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి అన్న ప్రసాదం స్వీకరించారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తాజా మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి



పటాన్ చెరు సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం) వినాయక నవరాత్రోత్సవ కార్యక్రమంలో భాగంగా ఇస్నాపూర్ గ్రామం పద్మారావు నగర్ కాలనీలో మేధా ఇన్ఫ్రా అపార్ట్మెంట్ లో వినాయకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తాజా మాజీ ఉపసర్పంచ్ శోభ కృష్ణారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరుతూ హిందూ ధర్మం ప్రకారం గణనాథుని మొదటగా పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీ అని తెలుపుతూ ప్రతి శుభకార్యంలో ముందుగా గణనాథుని పూజలు నిర్వహించిన కలనే ఈ కార్యక్రమమైనా ప్రారంభిస్తాము కాబట్టి ఈ యొక్క వినాయకుని ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని అందరు కూడా ఆయురారోగ్యంగా అష్టైశ్వర్యం గా భోగభాగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని కోరినారు . ఈ కార్యక్రమంలో పటాన్ చెరు మాజీ జడ్పిటిసి గడీల శ్రీకాంత్ గౌడ్,తాజా మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి,మాజీ ఎంపీటీసీ గడ్డం శ్రీశైలం, వార్డ్ మెంబర్ నారాయణ దాసు , మీద ఇన్ఫ్రా కమ్యూనిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత శరణార్థులకు చేయూతగా భారత వికాస్ పరిషత్



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 15 నిజం న్యూస్ సెప్టెంబర్ ఒకటో తారీకు 2024 న కురిసిన అతి భారీ వర్షాల కారణంగా మానుకోట జిల్లా మరియు ఖమ్మం జిల్లాలోని ఎన్నో గ్రామాలు వరద థాటి కి నీట మునిగాయి, ఇంట్లో ఉన్న అన్ని వస్తువులు నీటిలో కొట్టుకుపోయి,ఇల్లు కూలిపోవడం జరిగింది.మరి అటువంటి వారికి అండదండలుగా ఉండడం కోసం భారత వికాస్ పరిషత్ మానుకోట వారు ముందుకొచ్చి బాల్ని ధర్మారం గ్రామస్తులకు నిత్యవసర సరుకులు, కూరగాయలు, బట్టలు మరియు బెడ్ షీట్లు అందజేయడం జరిగింది.

# కాలుష్యపు కోరల అంచుల్లో ఉన్న వెంచర్ కు అనుమతులు ఎలా...

### - అధికారుల కనుసైగల్లోనే ఈ తతంగం..




మాడ్గుల సెప్టెంబర్ 15 (నిజం చెపుతాం): కాలుష్యపు కోరల అంచుల్లో ఉన్న వెంచర్ కు అనుమతులు ఎలా మంజూరు చేస్తారని మండల ప్రజలు సంబంధిత అధికారులపై బహిరంగంగానే విమర్శలు గుప్పిస్తున్నారు.మాడ్గుల మండలంలోని కోల్కులపల్లి గేటు సమీపంలో సర్వే నెంబర్ 42,43,44 గత ఏడాది నర క్రితం శ్రీ అరుణోదయ ఇన్ఫ్రా పేరుతో సాగర్ హైవే రోడ్డు పక్కన వెంచర్ ఏర్పాటు చేశారు.వెంచర్ కు సమీపంలో బాయిల్డ్ రైస్ మిల్లు,కెమికల్ ఫ్యాక్టరీ, పలుగురాళ్ల ఫ్యాక్టరీ వీటితో పాటు చిన్న చిన్న విషవాయువులు వేలు వడే ఫ్యాక్టరీలు ఉన్నప్పటికీ మొదటగా గ్రామపంచాయతీ అనుమతులు ఇవ్వడంలో అంతర్యం ఏమిటో అంతుచిక్కడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై వెంచర్ కు సమీప గ్రామాల ప్రజలు సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని ఆరోపిస్తున్నారు. ఏదేమైనాప్పటికీ వెంచర్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలంటే నిబంధనల ప్రకారం పొల్యూషన్ బోర్డు నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్, నేటిపారుదల శాఖ నుండి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్,వీటితో పాటు తదితర అనుమతి పత్రాలతో డిటిసిపి అనుమతి కొరకు డిటిసిపి అధికారులకు అందజేయవలసి ఉంటుంది.వెంచర్ నిర్వాహకులు తదితర శాఖల అధికారులను లోబర్చుకొని అనుమతులు పొందినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఏదేమైనాప్పటికీ గ్రామ కార్యదర్శి గ్రామ పంచాయతీకి రావాల్సిన 10 శాతం భూమిని రిజిస్ట్రేషన్ వెంచర్ నిర్వాహకులతో చేయించుకోకుండా,వెంచర్ డెవలప్మెంట్ పూర్తి అయ్యేంతవరకు 15 శాతం భూమి మార్ట్ గేజ్ చేయించుకోకుండా వెంచర్ నిర్వాహకులకు అడ్డదారిలో అనుమతి ఇచ్చినట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. అనుమతులు ఇచ్చినప్పటికీ వెంచర్ నిర్వాహకులు నియమ నిబంధనల ప్రకారం వెంచర్ లోని అన్ని పనులు పూర్తి చేసి ప్లాట్లు అమ్ముకోవాల్సి ఉంటుంది కానీ ఆ నిబంధనలను తుంగలో తొక్కి ఎలాంటి పనులు పూర్తి చేయకుండా తన ఇష్టానుసారంగా ప్రతి ఆదివారం దూర ప్రాంతాల ప్రజలను తీసుకొచ్చి మభ్యపెట్టి గజానికి 15 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు అమ్ముతున్నట్టు ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ తతంగం అంతా జరిగిన తీరు చూస్తే వీరి వెనుక ఉన్న బడా



నాయకుడు ఎవరని మండల ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు తక్షణమే చొరవ చూపి కాలుష్యం వెదజల్లే ప్రాంతంలో వెంచర్ నిర్మాణం సరైనది కాదని మంజూరు చేసిన అన్ని అనుమతులను రద్దుచేసి ఇప్పటికే అందులో ప్లాట్లు కొన్న బాధితులకు వారి డబ్బులను ఇప్పించి కాలుష్యం వెదజల్లే ప్రాంతాం నుంచి వెంచర్ ను తొలగించాలని సమీప గ్రామాల ప్రజలతో పాటు గ్రామ ప్రజలు, మండల ప్రజలు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో మండల ప్రజలు వేచి చూడాల్సిందే.

## నేను సైతం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన గణనాథుడి మండప సభ్యులకు టీ షర్ట్ స్పాన్సర్షిప్ చేసిన ఎన్.ఎస్. యు.ఐ మండల అధ్యక్షుడు శాబుద్దీన్

కల్వకుర్తి కడ్తాల్ ప్రతినిధి సిద్దిక్ సెప్టెంబర్ 15 ( నిజం చెపుతాం ):- కడ్తాల్ మండల కేంద్రం మక్త మాదారంలోని వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా నేను సైతం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించబడిన గణనాథుడి మండప సభ్యులకు నిమ్మజన ఉత్సవానికి టీషర్ట్స్ స్పాన్సర్ చేసిన ఎన్.ఎస్.యు.ఐ మండల అధ్యక్షుడు ఎండీ.శాబుద్దీన్ ఈ సందర్భంగా శాబుద్దీన్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా జరుపుకునే వినాయక చవితి ఉత్సవాలలో నేను భాగాస్వామ్యం కావడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు. యువత కూడా ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆధ్యాత్మిక భావంతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలవడుతుందని, గ్రామాలలో స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందన్నారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని శాబ్బుద్దిన్ కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహా ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు బిచ్యా నాయక్, హన్మనాయక్, లక్పతి నాయక్, సత్యం, నర్సింహా గౌడ్, నారాయణ, శ్రీకాంత్, శేఖర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## వృధాగాపారుతున్న గోపాల సముద్రపు ( చెరువు) నీళ్లు..





నిజం న్యూస్ ( పెద్దమందడి మండలం ) సెప్టెంబర్ 15. వనపర్తి జిల్లా పెద్దమందడి మండలంలోని గోపాల సముద్రం చెరువు ఇటీవల భారీ వర్షాలకు నిండుకుండలా మారి అలుగు పారుతుంది, ఇదిలా ఉండగా ఆదివారం ఉదయం నీటిని వృధాగా వదులుతున్నారని తెలుసుకున్న గ్రామస్తులు రైతులు, చెరువు దగ్గరికి చేరుకొని , గ్రామస్తులకు తెలుపకుండా చెరువు నీటిని వృధాగా వదలటం ఏంటని, అధికారులపై , రైతులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.. చాలా సంవత్సరాల తర్వాత చెరువు నిండటంతో వర్షాలకు నిండిన నీటిని వృధాగా వదులుతున్నారని, గ్రామస్తులు ఆరోపించారు. చెరువు కట్ట నిర్మాణం నాణ్యత లేకుండా నాసిరకంగా నిర్మించారని అందుకు చెరువు కట్ట కోతకు గురవుతుందని తెలుసుకుని ముందస్తుగా నీటిని వదులుతున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామ రైతులు ప్రజలు ఆగ్రహించడంతో అధికారులు వెంటనే స్పందించి నీటిని నిలువరించడం జరిగింది. గ్రామ రైతులకు గ్రామస్తులకు తెలియకుండా, ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకుని రైతులకు మేలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పుడు ఉన్నటువంటి తూము నుండి కాకుండా వేరే శాశ్వత పరిష్కారం చూపాల్సిందిగా అధికారులను గ్రామస్తులు రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు గ్రామస్తులు యువకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఘనంగా సన్మానించిన మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా బ్యూరో సెప్టెంబర్15 వనపర్తి పట్టణంలో దాదాపు అర్థ శతాబ్దం కాలంగా ప్రజలకు సేవ చేసే నలుగురి డాక్టర్లలో ఒకరిగా పేరు తెచ్చుకున్న డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా వారిని చిన్నప్పటినుండి అభిమానించే వారిలో ఒకరుగా ఉన్న మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ వార్డు సభ్యులతో కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. గాంధీచౌక్ ప్రాంతంలో విశ్వేశ్వర్ రెడ్డి ఎప్పటినుండో క్లినిక్ పెట్టి చుట్టుపక్కల గ్రామాలు, అక్కడ నివసించే పేద ప్రజలకు ఎన్నో సంవత్సరాలుగా సేవ చేస్తూ, ఇప్పటికీ చేయి చూసి మందులు ఇస్తే ఏ రోగమైన వెంటనే తగ్గిపోతుందని వారి వద్దకు వెళ్తే తక్కువ ఖర్చుతో పేదలకు వైద్యం అందుతుందని సతీష్ యాదవ్ తెలిపారు.సన్మానించిన వారిలో విజేత రాములు, గుంట్ల విష్ణు, బాలస్వామి, నిఖిల్ గౌడ్,రాకేష్, మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.

## శివ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ సెప్టెంబర్ 15 నిజం న్యూస్ మరిపెడ బంగ్లా సీతారాంపురం కాలనీ శివ సాయి గణేష్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమం విజయవంతం చేశారు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు కేసోజు సాయికుమార్, తీగల పృథ్వి , మాచర్ల సంతోష్, గుండ గాని స్టాలిన్, శీను,నిఖిల్ , అభినవ్, కళ్యాణ్, అక్షయ్, తరుణ్, రేఖ వెంకటేశ్వర్లు, సాయి, నవీన్ ,మని కృష్ణ, చందు తరుణ్

# విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకం

### - పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

తొర్రూరు సెప్టెంబర్ 15(నిజం న్యూస్)విద్యా ప్రమాణాల పెంపులో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.ఆదివారం డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) మహబూబాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ప్రోగ్రాం చైర్మన్ గా వ్యవహరించగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు ముత్తినేని జయప్రకాష్ అధ్యక్షత వహించారు.కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు ఎస్. మధుసూదన్ లతో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద బిడ్డలకు నాణ్యమైన విద్య అందించడంలో ప్రైవేట్ పాఠశాలలు కృషి చేస్తున్నాయని కొనియాడారు. పేద బిడ్డలకు కార్పోరేట్ స్థాయి విద్యను అందిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడడంలో ప్రైవేటు పాఠశాలల పాత్ర కీలకమన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు జారీ చేసే విషయమై సీఎంతో మాట్లాడతానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల వర్తింపు విషయంలో ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు సముచిత ప్రాధాన్యమిస్తామన్నారు.నిరుద్యోగ యువతకు ప్రైవేటు పాఠశాలలు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు చేయూతనిస్తున్నాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషి చేస్తానని హామీనిచ్చారు.సమకాలీన పరిస్థితులకు అనుగుణంగా వినూత్నమైన విధానాలతో విద్యాబోధన సాగాలని, నూతన సాంకేతిక నైపుణ్యాలను పాఠశాలలు అందిపుచ్చుకోవాలని కోరారు. విద్యారంగం పై ప్రభుత్వానికి ప్రత్యేక దృష్టి ఉందని, విద్యార్థులను ఉత్తమ మానవ వనరులుగా తయారు చేసేందుకు ప్రభుత్వం చొరవ చూపుతుందన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల మార్కులు, ర్యాంకులపై దృష్టి సారించకుండా వారిలో విద్యాపరంగా మేధో వికాసం, తెలివితేటలు గ్రహించాలన్నారు.ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు సాదుల మధుసూదన్ మాట్లాడుతూ...ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల్లో 25 శాతం మందికి విద్యా హక్కు చట్టం కింద ఫీజు రీయంబర్స్ మెంట్ సౌకర్యం ప్రభుత్వం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో విద్యా పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటుకై ట్రస్మా కు ప్రభుత్వం ఐదెకరాల స్థలం కేటాయించాలని కోరారు. అక్కడ ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం ద్వారా నాణ్యమైన విద్య అందించడానికి వీలవుతుందన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు అందించాలని కోరారు. ప్రైవేటు పాఠశాలల సమస్యల పరిష్కారానికి ఐక్యత అవసరమని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళూరు రామచంద్రయ్య, ఎంఈఓ రాము, సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి రాఘవేందర్ రెడ్డి, రాష్ట్ర సలహాదారు భూపాల్ రావు, గోపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన సలహాదారు శంబారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వెంకట్ రెడ్డి, రాష్ట్ర ఈసీ మెంబర్ ఖలీద్ పాషా, జిల్లా కోశాధికారి అప్పారావు, జిల్లా కార్యదర్శి యాకాంతం గౌడ్, మండల అధ్యక్షుడు రమేష్, ట్రస్మా ప్రతినిధులు పాల్గొన్నారు.

